SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం *** విజయవాడ మంగళవారం 9-2-1971 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA నెం. 57 సంచిక 305 6 పుటలు 12 పైసలు

ఆంధ్ర పత్రిక చందా వివరాలు

	పోస్టు ద్వారా	విజయవాడ ద్వారా
సంవత్సర చందా	54-00	44-00
అర్ధ సంవత్సరం	27-00	22-00
త్రైమాసికం	13-50	11-00
నెల చందా	4-50	3-75

మేనేజరు,
ఆంధ్ర పత్రిక.

ఇంటి ఇంటికును
ఇండియాలో మిక్కిలి త్రుటి దరణ పొందిన లాంపులు
బెంగాల్
ఇండియాలో తొలి తయారీ.
జి.ఎ.పరశురామ్ అండ్ కో
లకడికాపూల్, హైదరాబాద్-4.

లావోస్ భూ భాగంలోకి దక్షిణ వియత్నాం సేనల ప్రవేశం

కమ్యూనిస్టు స్థావరాలు, సప్లయి మార్గాల నిర్మూలనకు సైనిక చర్య

సైగాన్, ఫిబ్రవరి 8: లావోస్‌లోని ఉత్తర వియత్నాం స్థావరాలపై దాడి జరుపవలసిందిగా ప్రభుత్వ సాయుధ దళాలకు తాను ఉత్తర్వు చేశానని దక్షిణ వియత్నాం అధ్యక్షుడు గుయెన్ వాన్ థీయూ నేడు ప్రకటించారు.

దక్షిణ వియత్నాం సేనలు భారతీయ కాలమానం ప్రకారం నేటి తెల్లవారుజామున 4.32 గంటలకు సరిహద్దులను దాటి లావోస్‌లోనికి ప్రవేశించాయి.

అధ్యక్షుడు గుయెన్‌వాన్‌థియూ దక్షిణ వియత్నాం ప్రజలకు సైనికులకు ఒక సందేశం ఇస్తూ ఒకటవ సైనిక మండలంలో వియత్నాం లావోస్ సరిహద్దు పాడ పువా లావోస్ భూభాగంలో గల కమ్యూనిస్టు ఉత్తర వియత్నాం స్థావరాలపై దాడులు జరుపవలసిందిగా వియత్నాం రిపబ్లికన్ సాయుధ దళాలకు 1971 ఫిబ్రవరి 8వ తేదీన తాను ఉత్తర్వు చేశానని తెలియజేశారు.

ఈ సైనిక చర్య పరిమితమైన భూభాగంలో, పరిమితమైన కాలంలో జరుగుతుందని, లావోషియన్ భూభాగంలో కమ్యూనిస్టు ఉత్తర వియత్నాం సేనల సప్లయి మార్గాలను ఆక్రమ ప్రవేశ మార్గాలను విచ్ఛిన్నం చేయడమే ఈ చర్య లక్ష్యమని ఆయన తెలియజేశారు.

ముగ్గురు అమెరికన్ సైనికుల మృతి

ఉత్తర సరిహద్దు పొడవునా పరిపేత చర్యలు జరుపుతున్న అమెరికన్ సైనికులకు ఉత్తర వియత్నాం సైనికుల మధ్య నిన్న రాత్రి సంఘర్షణ జరగడంతో ముగ్గురు అమెరికన్ సైనికులు మరణించారని నేడు సైగాన్‌లో ప్రకటించారు.

నిన్న బిన్‌టూయా రాష్ట్రంలో జరిగిన పోరాటంలో ఆర్గురు అమెరికన్లు మరణించారు. 9 మంది గాయపడ్డారు.

కంబోడియాలో చాటుమాటు దాడులు

వాంఫెన్, ఫిబ్రవరి 8 : ఇక్కడకు 140 కిలోమీటర్ల దూరంలో పిక్‌నిక్ కమ్మకు దక్షిణంగా ఉన్న స్రెంబెల్ క్రాస్ రోడ్డు సమీపాన ముగ్గురు సైనికా సరఫరాలతో వెడుతున్న శకటాలపై వియత్నాం దళాలు నిన్న మాటు వేసి దాడి జరిపాయి. ఫలితంగా జరిగిన సంఘర్షణలో ముగ్గురు ప్రభుత్వ సైనికులు మరణించారు. అనేకమంది గాయపడ్డారు. మెకాంగా తూర్పు తీరాన గల ప్రాంతంలో కంబోడియా ప్రభుత్వ దళాలు నిన్న 100 కమ్యూనిస్టు నావలను ముంచి వేశాయి. అక్కడ కమ్యూనిస్టు సేనలకు ప్రభుత్వ దళాలకు పోరాటం జరిగింది. నష్టం వివరాలు తెలియలేదు.

"రక్త, రుధిరం, ప్రళయం, మరణం, హాలాహలం, విప్లవం, తాండవం...ప్రస్తుతానికొక కప్పు కాఫీ, సిగరెట్లూ!"

హర్యానా ఎస్.వి.డి. శ్రీ చాండ్‌రామ్ రాజీనామా

చండీఘర్, ఫిబ్రవరి 8 : హర్యానా శాసన సభలో ప్రతిపక్ష సంయుక్త విధాయక్ దల్ ఉప నాయకత్వానికి తాను రాజీనామా చేసినట్టు శ్రీ చాండ్‌రామ్ నేడు ప్రకటించారు. కొత్త కాంగ్రెస్‌లో తాను చేరే విషయంపై మూడు రోజులలో నిర్ణయం గైకొనగలనని ఆయన తెలిపారు.

మాజీ ఉప ముఖ్యమంత్రి అయిన శ్రీ చాండ్‌రామ్ ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తాను నిన్న ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకున్నానని, లోక్‌సభ ఎన్నికలలో పోటీచేసే కొత్త కాంగ్రెస్ అభ్యర్థులకు నిర్బంధంగా తాను మద్దతు ఇవ్వగలనని ఆమెకు హామీ ఇచ్చానని తెలిపారు.

తాను రేపు కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్జీవన్‌రామ్‌ను కలవనుకొనగలనని తర్వాత కొత్త కాంగ్రెస్‌లో చేరవలసిందిగా ప్రధాని ఇందిరా గాంధి, శ్రీ జగ్జీవన్‌రామ్ తనను అభ్యర్థించిన విషయంపై నిర్ణయం తీసుకొనగలనని ఆయన చెప్పారు.

కాంగ్రెస్‌లో చీలిక అనంతరం ప్రధాన మంత్రి విధానాలు, ప్రగతిశీలక శక్తులకు మద్దతు ఇవ్వాలన్న తన వైఖరి సుస్పష్టమయినదని ఆయన అన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ కొత్త కాంగ్రెస్‌లో చేరేందుకు శ్రీ చాండ్‌రామ్‌నుంచి ఎలాంటి దరఖాస్తు తనకు ఇంతవరకు అందలేదని, భవిష్యత్తులో ఏమి జరుగుతుందో మనం వేచి చూద్దామని అన్నారు.

శుక్రవారం ఢిల్లీలో పాకిస్తాన్ హైకమిషన్ కార్యాలయం ముందు ప్రదర్శనలను జరుపుతున్న విద్యార్థులను అదుపులో పెట్టడానికి ప్రయత్నిస్తున్న పోలీసుదళం.

అపోలో-14 ప్రయాణం మార్గం కొద్దిగా సవరణ

మంగళవారం అమెరికన్ వ్యోమగాములతో కిట్టీహాక్ బయలుదేరనుండడం భూమిపై అవతరణ

హ్యూస్టన్, ఫిబ్రవరి 8 : భూమికి తిరుగు ప్రయాణం కట్టిన అపోలో—14 ఇప్పుడు మంగళవారంనాడు బదులు బుధవారంనాడు పసిఫిక్ మహా సముద్రంలో అవతరించే సూచనలు కన్పిస్తున్నాయి.

చంద్రమండలయాత్ర పురోగతిలో జాప్యం జరగడం అనేది ఇందుకు కారణంకాదని అంతర్జాతీయ తేదీలకు అనుగుణంగా ఇలా జరుగుతోందని చెబుతున్నారు.

వ్యోమగాములు అలాన్ షెపర్డ్, ఎడ్గర్ మిచ్చెల్ స్టువర్ట్ రూసాలు కిట్టీ హాక్ నౌకలో భూమిపైకి దూసుకొని వస్తున్నారు. చంద్రమండల యాత్రలలో ఇదివరకెన్నడూ లేనంత ఖచ్చితంగా ఈ నౌక ప్రయాణం జరుగుతోందని ఇక్కడి కంట్రోలు కేంద్రం అధికారులు చెప్పారు.

ముగ్గురు వ్యోమగాములు 11 గంటలు నేడు నిద్రపోయి లేచారు. సున్నా గురుత్వాకర్షణ శక్తి దశలో ఏమి చేయాలో తెలుసుకొనడానికాను తమ నౌకలో కూర్చునే శాస్త్రీయ, సాంకేతిక ప్రయోగాలు జరుపుతున్నారు.

కొన్ని ప్రయోగాలను భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 6—43 గంటలకు భూమిమీదకు ప్రసారం చేస్తున్నారు.

గతరాత్రి 10—17 గంటలకు ఈ ముగ్గురు వ్యోమగాములు ప్రయాణం చేస్తున్న అపోలో—14 భూమికి 207626 మైళ్ల ఎడమవ వున్నది. ఆ సమయంలో అది గంటకు 2405 మైళ్ల వేగంతో ప్రయాణం చేస్తున్నది.

అపోలో 14-ప్రయాణ మార్గం సవరణ

అపోలో—14 భూమండలం మార్గాన్ని సవరించడంకోసం నౌకను ప్రక్కకు త్రిప్పవలసిందిగా హ్యూస్టన్‌లోని రోదసీ నియంత్రణ వ్యోమగాములకు గతరాత్రి ఆదేశించారు.

అపోలో—14 చోదకుడు స్టువర్ట్ రోజా నౌకలోని ప్రధానమైన ఇంజన్‌ను కొద్ది సేపు పనిచేయించడం ద్వారా ఈ పనిని విజయవంతంగా నెరవేర్చగలిగాడు. భారతీయ కాలమానం ప్రకారం నేటి తెల్లవారుఝామున 12.31 గంటలకు రూజా ఇంజనును మూడు సెకన్లసేపు పనిచేయించి నౌక వేగాన్ని గంటకు 8 కిలో మీటర్లు పెంచాడు. దీనివల్ల నౌక పని అయిన కోణంలో ప్రయాణం చేసి పసిఫిక్ మహా సముద్రంలో దిగడానికి వీలవుతుంది. ఇంజన్ రాకెట్లను పని చేయించిన సమయంలో వ్యోమ నౌక భూమికి326699 కిలోమీటర్ల దూరంలో వున్నది. ఇది తమకెంతో సంతోషంగా వున్నదని కంట్రోల్ కేంద్రం అధికారులు చెప్పారు. నౌకమార్గాన్ని సవరించడానికి అధికారులు మొదట రద్దు చేశారు. అయితే తర్వాత స్వల్పంగా సవరించడానికి తీర్మానించుకొన్నారు.

నేటి తెల్లవారు రూమున 1—81 గంటలకు అపోలో 14 సెకన్‌కు 36 0 అడుగుల వేగంతో ప్రయాణంచేస్తూ భూమికి 3 7000 కిలో మీటర్ల దూరంలో వున్నది.

ఈ తెల్లవారు రూమున 2—53 గంటలకు అపోలో—14 భూమికి31601 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అది అప్పుడే నాలుగో వంతు దూరాన్ని గడచింది. నౌక ప్రయాణమార్గాన్ని విజయవంతంగా మార్చినప్పుడు తాము చాలా గర్వపడుతున్నామని వ్యోమగాములు సందేశం పంపారు. నౌకలో చంద్రశిలలకు తగినంత బాగా లేదని వారు ఫిర్యాదు చేశారు..

కొత్త కాంగ్రెస్ ఎన్నికల చిహ్నంపై రిట్ త్రోసివేత

మద్రాసు, ఫిబ్రవరి 8: ఆవుదూడ గుర్తును కొత్త కాంగ్రెస్ వినియోగించుకొనడానికి ఎన్నికల అధికారులు అనుమతించకుండా నిరోధించడానికి మద్రాసు హైకోర్టు నేడు నిరాకరించింది.

ఏ చిహ్నాన్ని ఏ పార్టీకి కేటాయించాలో నిర్ణయించేది ఎన్నికల అధికారులేనని, న్యాయస్థానం యిందులో జోక్యం చేసుకోనదని, ఈ సమస్యపై దాఖలైన రిట్‌ను త్రోసివేస్తూ చెప్పారు.

సర్వారావుపేట సీటు ఇండిపెండెంటుకు సంస్థ-కాంగ్రెసు మద్దతు

ఒంగోలు, ఫిబ్రవరి 8 : గుంటూరుజిల్లా సర్వారావుపేట లోకసభకు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్న శ్రీ వై. చిన్నవరసింహారావును రాష్ట్ర ప్రజాస్వామ్యపక్షాలు బలపరచగలవని రాష్ట్ర సంస్థాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ జి.సి. కొండయ్య నేడు ప్రకటించారు.

ఈ సీటు సంస్థా కాంగ్రెస్‌కు కేటాయింపు జరిగింది. అభ్యర్థి నిర్ణయం శ్రీ సంజీవరెడ్డి నిర్ణయానికి వదలివేశారు. ఆ నియోజక వర్గంలో వివిధ పరిస్థితులను బట్టి శ్రీ చిన్న వరసింహారావును బలపరచాలని శ్రీ సంజీవరెడ్డి నిర్ణయించినట్టు శ్రీ కొండయ్య తన ప్రకటనలో వివరించారు.

శ్రీ ఎం. ఇన్నయ్య అనేవారు సంస్థా కాంగ్రెస్ అభ్యర్థిగా సర్వారావుపేట సీటుకు నామినేషన్ వేశారని పత్రికలలో వచ్చిన వార్తను ఖండిస్తూ శ్రీ కొండయ్య నేడు మరొక ప్రకటన చేశారు. ఈ నియోజక వర్గంలో సంస్థా కాంగ్రెస్ అభ్యర్థిని పోటీ పెట్టడం లేదని, శ్రీ ఇన్నయ్యతో తమకు సంబంధం లేదని కూడా ఆయన ఈ ప్రకటనలో వివరించారు.

విశాఖపట్నంలో నక్సలైటు అరెస్టు

విశాఖపట్నం, ఫిబ్రవరి 8 : నక్సలైటు శనిదులాల్ దానుమ ఇక్కడ నౌకా ఆయుధాల గిడ్డంగిలో పని చేసే ఒక వ్యక్తి ఇంటి వద్ద నేడు అరెస్టు చేశారు. ఒక కేసులో పశ్చిమబెంగాల్ పోలీసులు ఇతని కోసం వెతుకుతున్నారు.

పశ్చిమబెంగాల్ పోలీసులు అతనిని కలకత్తాకు తీసుకువెడతారు. (స్వ.వి.)

ప్రముఖ విద్యావేత్త కె.ఎమ్. మున్షి కాలధర్మం

బొంబాయి, ఫిబ్రవరి 8: భారతీయ విద్యాభవన్ వ్యవస్థాపకుడు, ప్రముఖ విద్యావేత్త శ్రీ కె.ఎమ్. మున్షీ నేటి సాయంత్రం ఆరు గంటలకు ఇక్కడ కాలధర్మం చెందారు. వీరి వయస్సు 84 సంవత్సరాలు.

శ్రీ మున్షి కొంత కాలంగా అస్వస్థతతో వున్నారు.

గత వారాంతంలో ఆయనపరిస్థితి విషమించింది. నేటి మధ్యాహ్నం గుండెలో బాధగా వున్నట్లు శ్రీ మున్షి చెప్పారు. సాయంత్రం ఆరు గంటలకు ఆయన కన్నుమూశారు. ఆ సమయంలో ఆయన భార్య శ్రీమతి లీలావతిమున్షి, కుమారులు శ్రీ జగదీష్‌మున్షి, శ్రీ గిరీష్‌మున్షి, కుమార్తెలు శ్రీమతి పరశ, శ్రీమతి ఉషారఘువతి ఆయన దగ్గర వున్నారు.

శ్రీ మున్షి భౌతిక దేహానికి రేపు ఉదయం 8—30 గంటలకు అంత్య క్రియలు జరుగుతాయని భారతీయ విద్యాభవన్ ప్రకటించింది.

వార్ధా పాఠశాలలో తెలుగు బోధన

వచ్చే సంవత్సరం ప్రారంభం

సెవాగ్రామ్, ఫిబ్రవరి 8 : వచ్చే సంవత్సరం నుంచి వార్ధా పాఠశాలలో ఏడవ తరగతినుండి తెలుగు బోధనను ప్రవేశపెట్టడానికి వార్ధా ప్రభుత్వం నిర్ణయించింది.

ఇది జాతీయ సమైక్యతకు సంబంధించిన విషయాల సభలో పరిగణిస్తూ రాష్ట్ర గవర్నర్ శ్రీ బి.కే. చక్రవర్తి పేర్కొన్నారు.

గుంటూరు లోక్‌సభ నియోజకవర్గములోని ప్రజానీకమునకు విజ్ఞప్తి

నేనొక సామాన్య కుటుంబీకుడను. నేను గుంటూరు లోక్‌సభ స్థానమునకు ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయుట కొంతమంది మమ్మయ్యలకు హేళన అయింది. నాకు కోట్లు, లక్షలు, వేలు లేవు. నాకు కోట్లు లక్షలు, వేలు ప్రజలే అని తోచి దిగినాను. గవర్నమెంటును గౌరవిస్తాను. ప్రజా రక్షణ కావాలిగాని భక్షణకాదు. నాకు పార్టీలమీద అభిమానముగాని, ముటాతత్వాలుగాని, మతద్వేషాలుగాని, లక్షలు గడిద్దామనిగాని లేదు. నేను సామాన్యడను గావ సామాన్య ప్రజల కష్టనష్టాలు సామాన్య ప్రజలే గుర్తిందాలి. నేను ప్రజా సేవ నిమిత్తమే దిగినాను. గాని పదవుల నిమిత్తముకాదు. నేను ఏదీక్షతో నిలబడినానో ప్రజలుకూడా ప్రతిపోటా ఆ దీక్షతో నిలబడతారని నమ్ముతున్నాను. నేను అమ్ముడుపోయే వాడను మాత్రం కాను. బూతులలో నా పేరు గుర్తుగల బాలెట్ పెట్టె తప్ప నాకు ప్రచారముకాని, ఏజెంట్లుకాని, పోటర్లను తెచ్చు వాహనములు గాని, ఎన్నికల కార్యాలయములుగానిఉండవు. ఇది సాధారణఎన్నికలు. మీవోట్లమరహస్యముగాఉంచెదరు.

గోవిందరాజుల లక్ష్మీనారాయణ
గుంటూరు—2

ఎన్నికల కార్యక్రమంలో రెండవ ఘట్టం పూర్తి

128 స్థానాలకు నామినేషన్ల గడువు, 92 స్థానాలకు ఉపసంహార గడువు పూర్తి

బొంబాయి, ఫిబ్రవరి 8: 128 లోక్‌సభా స్థానాలకు నామినేషన్ల కాల వ్యవధి, 92 స్థానాలకు ఉపసంహరణల గడువు ముగియడంతో ఎన్నికల కార్యక్రమంలో మరొక దశ నేడు గడచి పోయింది. ఈ 92 స్థానాలలో 63 ఓపెన్ స్థానాలు కాగా 39 స్థానాలు రిజర్వేషనుకు సంబంధించినవి.

కాగా, ఆరు రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన 128 స్థానాలకు నామినేషన్లు వేసిన అభ్యర్థులు ఫిబ్రవరి 11 లోగా తమ నామినేషను ఉపసంహరించుకోవచ్చును.

ఇక మిగిలి వున్నవి పశ్చిమ బెంగాల్, త్రిపుర. ఇక్కడ నామినేషన్లకు ఆఖరు రోజు ఫిబ్రవరి 10 కాగా ఉపసంహరణలకు ఫిబ్రవరి 13 వరకు గడువు వున్నది.

ఈ దిగువ రాష్ట్రాలలో నామినేషన్ల గడువు నేటితో ముగిసింది. బాకెట్లలో వున్నది స్థానాలసంఖ్య. ఆంధ్రప్రదేశ్(41), మైసూరు (2), ఒరిస్సా (20), పంజాబ్ (13), హర్యానా (9). జమ్మూ, కాశ్మీర్ (6

కేంద్ర పాలిత ప్రాంతాలు : ఢిల్లీ (7). గోవా,డామన్,డయ్యూ (2), చండీఘర్ (1) దాద్రా—నాగర్‌హవేలీ (1) పాండిచ్చేరి (1)

అసన్‌సోల్ నుంచి అతుల్యఘోష్ - టీ

కలకత్తా, ఫిబ్రవరి 8: సంస్థా కాంగ్రెస్ నాయకుడు శ్రీ అతుల్యఘోష్ బర్డ్వాన్ జిల్లాలోని అసన్‌సోల్ నియోజక వర్గం నుంచి పోటీ చేస్తారు.

1967 లో జరిగినసార్వత్రిక ఎన్నికలలో బయట నియోజకవర్గం నుంచి పోటీ చేసి శ్రీ అతుల్యఘోష్ మిత్రపక్ష కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ జె. ఎం. బిశ్వాస్‌పైన పోటీ పోయారు.

ప్రభుత్వ యంత్రాంగం వినియోగం సమస్య ఢిల్లీ హైకోర్టులో దావా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 : ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రధాని, ఇతర మంత్రులు, కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగ్‌జీవన్ రామ్‌ల ఆదేశంలో పుంచవలదని ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరే దరఖాస్తును ఢిల్లీ హైకోర్టు ప్రత్యేక ధర్మాసనం నేడు స్వీకరించింది.

ఈ దరఖాస్తుపై ఫిబ్రవరి 17వ విచారణ జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం తరపున శ్రీ నిరేన్‌డే, ప్రధాని తరపున శ్రీ ఆత్రీ నోటీసులు స్వీకరించారు. సంస్థా న్యాయవాది శ్రీ నౌతోల్ తాను శ్రీ జగ్‌జీవన్‌రామ్ తరపున హాజరవుతామని చెప్పారు. ఎన్నికల ప్రధాన కమిషనర్‌కు కూడా నోటీసు ఇవ్వబడింది.

కాకినాడలో హర్తాళ్

కాకినాడ, ఫిబ్రవరి 8 : నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరుతూ సమ్మె చేస్తున్న ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు మద్దతుగా నేడు కాకినాడలో హర్తాల్ జరిగింది. దుకాణాలన్నీ మూసివేయబడ్డాయి. (స్వ.వి.)



"మహానుభావులారా సీతాదేవి దుఃఖమున అట్లు బాధపడుచున్నది
చెప్పేవి మాత్రమే శ్రీరంగనీతులు
జగపతి ఆర్ట్ పిక్చర్స్
దసరాబుల్లోడు
(పూజలందుకున్న బుర్రకథ)
చూడండి!
లక్ష్మీ పిరియ
నిర్మాత-దర్శకుడు: వి.బి.రాజేంద్రప్రసాద్
వెండితెర నవలకు : నవభారతి బుక్ హౌస్, విజయవాడ-2

ఇంగ్లీషు పుస్తకములు

How to Speak & Write Correctly 240 పేజీలు. రు. 3/— పోస్టేజి అదనం. A. S. Money&Co. 12—C, Oragadam Road, Ambattur, Madras-53.

ఆలూరు గ్రామ పంచాయితీ
వేలము ప్రకటన

కర్నూలుజిల్లా ఆలూరు గ్రామ పంచాయితీకి సంబంధించిన ఈ క్రింద ఉదహరించిన గుత్తలను 1971—72 సంవత్సరమునకు 22—2—1971 వ తేదీ సాయంకాలము సాయంత్రము 3 గంటలకు ఆలూరు పంచాయితీ ఆఫీసు దగ్గర వదరు పంచాయితీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచినవారు సరియైన సొల్వెన్సీ సర్టిఫికేట్లు శ్రీ తహశీల్దారు గారి నుండి పొంది వేలము పాడుటకు ముందుగా హాజరు పరచవలయును. ఇతర వివరములు ఆఫీసు పని వేళలకాలమందు తెలిసికొన వచ్చును.

గుత్త వివరములు	ధరావత్తు
1. వారపుసంత మార్కెట్టు	రూ. 500
2. బస్సుస్టాండు.	రూ. 200
3. బండిమాటు	రూ. 100
4. పశుల, గొర్రెలకసేళా	రూ. 50
5. పశువులకసేళా	రూ. 50
6. పశుల, గొర్రెల మాంసపు మార్కెట్టు	రూ. 25
7. పశువుల మాంసపు మార్కెట్టు	రూ. 25

(సం) ఓ. శ్రీరాములు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. గ్రామపంచాయితీ కార్యాలయము, ఆలూరు— కర్నూలు జిల్లా.

భారత ప్రభుత్వము
తంతి తపాలాశాఖ
వేలము నోటీసు

నెల్లూరు, కడప, చిత్తూరు జిల్లాలు అను మూడు జోనులుగా విభజింపబడిన నెల్లూరు టెలిగ్రాఫ్ ఇంజనీరింగ్ డివిజనుకు చెందిన తపాలా భవనములు 1971—72 సంవత్సరమునకు 22—2—1971 వ తేదీ సాయంకాలము సాయంత్రము 3 గంటలకు ఆలూరు పంచాయితీ ఆఫీసు దగ్గర వదరు పంచాయితీ ఎగ్జిక్యుటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచినవారు సరియైన సొల్వెన్సీ సర్టిఫికేట్లు శ్రీ తహశీల్దారు గారి నుండి పొంది వేలము పాడుటకు ముందుగా హాజరు పరచవలయును. ఇతర వివరములు ఆఫీసు పని వేళలకాలమందు తెలిసికొన వచ్చును.

గుత్త వివరములు	ధరావత్తు
1. వారపుసంత మార్కెట్టు	రూ. 500
2. బస్సుస్టాండు.	రూ. 200
3. బండిమాటు	రూ. 100
4. పశుల, గొర్రెలకసేళా	రూ. 50
5. పశువులకసేళా	రూ. 50
6. పశుల, గొర్రెల మాంసపు మార్కెట్టు	రూ. 25
7. పశువుల మాంసపు మార్కెట్టు	రూ. 25

(సం) ఓ. శ్రీరాములు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు. గ్రామపంచాయితీ కార్యాలయము, ఆలూరు— కర్నూలు జిల్లా.

ఏజెంటు కావలెను

ఈ క్రింది ఊళ్లలో ఆంధ్రపత్రికకు దినపత్రిక, సచిత్ర వారపత్రిక మరియూ భారతలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు నూతన ఏజెంట్లు కావలెను.

ఊరు	జిల్లా
తణుకు	— తూర్పు గోదావరి
పెడన	— కృష్ణా

మేనేజరు 'ఆంధ్రపత్రిక'

RAJASTHAN STATE LOTTERIES

రోజువారి డ్రా ఫలితములు :

డ్రా తేది 6—2—1971

రు. 1000 లు ప్రైజు పొందిన నెంబరు బి: 350582.

రు. 500 లు ప్రైజు పొందిన నాలుగు నెంబర్లు:

సి. 338113 డి. 036639
ఇ. 067130 ఎ. 199407

ఇతర సీరీస్‌లో గల ప్రైజు నెంబర్లకు ఒకటికి రు. 50 వంతున 20 కన్‌సొలేషన్ ప్రైజులు డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ & స్టేట్‌లాటరీస్, రాజస్థాన్, జైపూరు.

వ్యాపార వివరములు

1. క్లోరైన్ మరియు కాస్టిక్ సోడా స్లాంట్‌నకు తగిన ఆబిసన్ అమెరికన్ తయారు గ్రాఫైట్ బ్లాకులు:
475 × 475 × 80 ప్లైజ
675 × 175 × 80 ప్లైజ
2. గ్రాఫైట్ పౌడర్—99.5% కార్బన్‌తో
3. గ్రాఫైట్‌సిలిండ్రు — 6" నుండి 16" దయామీటర్.
4. గ్రాఫైట్ లోప్స్ — పొడెక్సు మరియు గ్రాఫైట్ ప్లేట్స్ కార్బన్ బ్రష్‌లకు తగినవి.

స్టాక్సువర్తి సిద్ధముగా లభించును. వివరములకు: సెలర్స్ రాయల్ మినరల్స్ & మెటల్స్ లిమిటెడ్ రోడ్, రాయల్ బిల్డింగ్, 4 వ అంతస్తు, కజ్జికుయి, అహమదాబాద్ — 1. ఫోన్: 20823. 376, జి. జి. రోడ్, జైకుల్లా, బొంబాయి—7, ఫోన్: 372750.

మూళ్లూరుపేట గ్రామపంచాయతి
కార్యాలయము
R. O. C. No. 422/70
నోటిఫికేషన్

నెల్లూరుజిల్లా మూళ్లూరుపేట గ్రామ పంచాయతి ఆఫీసరూలో తిరుగుచుండు కైస్సెమ్మలేని కుక్కలను పట్టుటకు తే. 15—2—71 ది మధ్యాహ్నము 3—00 గంటలలోగా మూళ్లూరుపేట గ్రామపంచాయతి స్పెషల్ ఆఫీసరువారికి టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే రోజు సాయంత్రము 4—00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షమున తెరువబడును. ప్రథమ ధరావతు క్రింద రు. 15/— లు చెల్లించవలెను.

స్పెషల్ ఆఫీసరు
గ్రామ పంచాయతి, మూళ్లూరుపేట.

పోలెండ్ కమ్యూనిస్టుపార్టీ కొంద సంఘం: గోముల్కా సహా ముగురికి ఉద్వాసన

వార్సా, ఫిబ్రవరి 8 : పార్టీకి నాయకత్వాన్ని వెరసడంలో ఘోరమైన పొరపాట్లు చేసినందుకుగాను పోలెండ్ కమ్యూనిస్టు పార్టీ మాజీ నాయకుడు వ్లాడిస్లావ్ గోముల్కాను పార్టీ కేంద్ర సంఘం సభ్యత్వం పంచిలి తాత్కాలికంగా తొలగించి వేశారని వార్సా రేడియో గతరాత్రి ప్రకటించింది.

క్రిస్మస్ పండుగకు ముందు ధరలు విపరీతంగా పెరిగినందుకు నిరసనగా బాల్టిక్ రేవు నగరాలలో కొట్లాటలు జరిగిన దరిమిలా ఏర్పడిన సంక్షోభాన్ని అంతమొందించడంకోసం ఉద్యమ స్థాయిలో జరిగిన పునర్వ్యవస్థీకరణ ఫలితంగా పార్టీ నాయకత్వానికి, పొలిట్‌బ్యూరోకు శ్రీ గోముల్కా గత డిసెంబర్ 20వ తారీఖున రాజీనామా చేశారు.

పార్టీ కొత్త అధినేత శ్రీ ఎడ్వర్డ్ గీరెక్ గతరాత్రి వార్సాలో పార్టీ కేంద్ర సంఘం విస్తృత సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్‌లో అల్లర్లకు ఆయన పదార్థాల ధరల పెరుగుదలే ప్రత్యక్ష కారణమని చెప్పారు.

శ్రీ గోముల్కాకు సన్నిహితులయిన ఆర్థిక శాస్త్రనిపుణుడు బోలెస్లావ్ జాజుజెక్సు, సిద్ధాంతవేత్త జెనోస్టేస్‌జ్కోను కూడా కేంద్రసంఘం నుంచి బహిష్కరించారు. పొలిటికల్ బ్యూరోలో సభ్యులయిన శ్రీ ఇగ్నాసీ లా—సావిస్కీ, శ్రీ స్టానిస్లావ్ కోసియోలెవ్‌లు తమ పదవులకు రాజీనామా ఇచ్చారు.

శ్రీ కోసియోలెవ్ కేంద్రసంఘం కార్యదర్శి వర్గం సభ్యత్వానికి కూడా రాజీనామా ఇచ్చినట్లు ప్రకటించారు.

—o:o—

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై అధిక ప్రచారం

పణాళికాసంఘ విభాగం సూచన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 : కుటుంబాన్ని పరిమితం చేసుకోవలసిన ఆవశ్యకతను గురించి ప్రజలు బాగా గ్రహించారు. మొత్తంమీద పరిస్థితి కొంత ఆశాజనంగానే ఉన్నా వివిధ రాష్ట్రాలు, జిల్లాలలో కుటుంబ నియంత్రణ కార్యక్రమం బాగా ప్రచారం కాలేదు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని గురించి పరిశీలన జరిపిన ప్రణాళికా సంఘానికి చెందిన కార్యక్రమాల మదింపు సంస్థపై అభిప్రాయానికి వచ్చినది.

10 ఏండ్ల కాలంలో వెయ్యికి 25 చొప్పున జననాల రేటు తగ్గించవలసిన అవసరాన్ని గురించి ప్రస్తావిస్తూ, ఇంతవరకు సాధించిన ఫలితాలవల్ల ఉదాసీనతకు ఏమీ తావు లేదని తేలిందని సైగా పరిమాణాత్మక రీత్యాను, ప్రామాణికంగాను ఇంకా అధిక కృషి జరుగవలసి ఉన్నదని పేర్కొన్నది.

—o:o—

కార్యం చెరువు క్రింద సాగుకు నీటితీరువ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8: సిరిసిల్ల తాలూకా అడివిపదిర గ్రామంలో గల ధర్మారం చెరువుక్రింద మన్నులు చేసిన నీటిలో పండించే పైర్లపై నీటి తీరువా విధింపుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఒక నిబంధనను రూపొందించారు.

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా అడివి పదిర గ్రామంలో ధర్మారం చెరువు నుండి మెట్ట చేలకు సరఫరాచేసిన నీటిపై వసూలు అట్టి శిస్తుగాక ఈ దిగువ రేటువ నీటి తీరువ వసూలు చేస్తారు.

మొదటి పైరుకు లేక ఒకే మాగాణి పంటకు ఎకరాకు రు. 15 లు సాగు చేసిన మెట్ట పైరులకు ఎకరాకు రు. 10 లు విధిస్తారు. దోవసల్ పంటలకు లేక రెండు మాగాణి పైరులకు ఎకరాకు రు. 22.50 లు విధిస్తారు.

మామూలు పంట పండించడానికి కావలసిన కాలంకంటే ఎక్కువ కాలం నీరు అభ్యం కాకపోతే మొత్తం విస్తీర్ణంపై ఎకరాకు రు. 22.50 లుకు రేటు మించకుండా దోవసల్ పంటలకు ఒక్క మాగాణి పైరుకు విధించిన రేటు వసూలు చేస్తారు.

—o:o—

ప్రభుత్వోద్యోగులతో కేరళ ముఖ్యమంత్రి చర్చల వైఫల్యం

తిరువేంద్రం, ఫిబ్రవరి 8 : ప్రభుత్వోద్యోగులకు తాత్కాలిక నమోయం సమస్యపై పరిష్కారం కోసం నేడు ప్రభుత్వోద్యోగుల సంఘాల ప్రతినిధులు, ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమేనన్‌లు జరిపిన సంప్రదింపులు విఫలమైనాయి.

నాలుగు కోట్ల రూపాయలు మేరకు ప్రభుత్వోద్యోగులకు ప్రయోజనం సమకూర్చడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. అయితే కేంద్ర ఉద్యోగులకు యిచ్చిన తాత్కాలిక నమోయాన్ని యివ్వవలసినదిగా ప్రభుత్వోద్యోగుల సిబ్బంది కోరుతున్నారు.

తమ కోర్కెలు అంగీకరించకపోతే ఫిబ్రవరి పదినుండి సమ్మె చేస్తామని సిబ్బంది హెచ్చరించారు.

22వ తేదీ నుండి విద్యుత్ పనివారి సమ్మె

విజయవాడ సర్కిల్‌లో జరుపడానికి నిర్ణయం

విజయవాడ, ఫిబ్రవరి 8: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ పనివారి సంఘం కృష్ణా, లీజనల్ శాఖ కార్యవర్గం సమావేశం లుక్కడ జరిగింది. విజయవాడ సర్కిల్ అంతట 22వ తేదీ ఉదయం పదిగంటలనుండి అనిశ్చితంగా ఉన్న స్థానిక సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె ప్రారంభించాలని నిర్ణయించారు. అక్రమంగా జరిగిన రిక్రూటింగ్‌ను రద్దుచేసి, తాత్కాలికంగా తొలగించిన కార్మికులను తిరిగి విధులలోకి తీసుకోవాలని, అంగీకారం కుదిరిన వివిధ కోర్కెలను అమలు పరచాలని పనివారు కోరుతున్నారు.

ఫజిల్కా సమస్య తిరగదోడేందుకు పంజాబ్ ప్రభుత్వం యత్నం

హర్యానా గవర్నర్ చక్రవర్తి విమర్శ

చండీగఢ్, ఫిబ్రవరి 8 : ఫజిల్కా, చండీఘర్ సమస్యలు 1970 జనవరి 29 న కేంద్రప్రభుత్వం యిచ్చిన తీర్పులో బాగానే అయినప్పటికీ హర్యానాకు ఫజిల్కా బదిలీ సమస్యను, పంజాబ్‌కు చండీఘర్ బదిలీ సమస్యను వేరు చేయడం ద్వారా సమస్యను తిరగదోడడానికి పంజాబ్ ప్రభుత్వం ప్రయత్నించడం విచారకరమని హర్యానా గవర్నరు శ్రీ బి. ఎన్. చక్రవర్తి నేడు అన్నారు.

శ్రీ చక్రవర్తి నేడు హర్యానా విధానసభ బడ్జెట్ సమావేశం తొలి రోజున ప్రసంగిస్తూ, గత జనవరి 15న పంజాబీ విధాన సభలో పంజాబీ గవర్నరు ప్రసంగించిన సందర్భంలో ఈ సమస్యపై వ్యక్తమయిన పంజాబ్ ప్రభుత్వ దోరణి హర్యానా ప్రభుత్వానికి ఆందోళన కలిగించిందన్నారు.

ఫజిల్కా ప్రాంతం పంజాబీ భాషా ప్రాంతమని, పంజాబీ భాషా ప్రాంతాలన్నీ పంజాబ్‌లో వెళ్ళాలన్న విధానానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని పంజాబ్ గవర్నరు, తమ ప్రసంగంలో పేర్కొన్న విషయాన్ని శ్రీ చక్రవర్తి ప్రస్తావించారు.

భాషాప్రాతిపదికపై ఏర్పాటయిన సంఘం ద్వారా నిర్ణయించబడిన వ్యవహారిక భాష ప్రాతిపదికపై మాత్రమే రాష్ట్రాల పరిహద్దుల పునర్వ్యవస్థీకరణ జరగాలని పంజాబ్ గవర్నర్ పేర్కొన్న విషయాన్ని కూడా శ్రీ చక్రవర్తి ఉదహరించారు. ఫజిల్కా ప్రాంతం విషయమై కొన్ని తాత్కాలిక నిర్ణయాలు గైకొనడం దురదృష్టకరమని కూడా పంజాబ్ గవర్నరు పేర్కొన్నారని ఆయన అన్నారు.

శ్రీ చక్రవర్తి తమ ప్రసంగంలో ప్రతిమంగా ఈ సమస్యను గురించి ప్రస్తావిస్తూ, ఏ సంఘం చండీఘర్‌ను హర్యానాకు ఇవ్వాలని సూచించిన విషయం సువిదితమని, అయినా జాతీయ శ్రేయస్సు దృష్ట్యా కేంద్రప్రభుత్వం నిర్ణయానికి విరుద్ధమని తెలపడం భావ్యం కాదని, హర్యానా భావించిందని అన్నారు. కేంద్రప్రభుత్వం తీర్పులో ఫజిల్కా, చండీఘర్‌లపై ప్రకటించిన నిర్ణయాలు అవిభాజ్యమైనవని, పార్లమెంటులో కూడా ఈ విషయం స్పష్టం చేయబడిందని ఆయన అన్నారు.

కోదాడ, హుజూర్‌నగర్ సమితులలో పాఠశాల భవనాలు

నల్గొండ, ఫిబ్రవరి 8: నల్గొండ జిల్లా పరిషత్ మూడవ స్థాయి సంఘం సమావేశం ఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ కె. నాలయ అధ్యక్షతన జరిగింది.

విద్య, వైద్య శాఖ ప్రణాళిక పథకాలు సమావేశం వారు సమీక్షించారు. ముగగా పరిషత్ ఉన్నత పాఠశాల భవనం విద్యుదీకరణకు రు. 250 లు మంజూరు చేశారు. వచ్చే విద్యా సంవత్సరంనుండి 20 హిందీ పండిత పదవులు, 20 ఎల్. డి. సి. లు, 35 అటెండరు పదవులు 49 మంది స్కూలులో నియామకాలు చేయడానికి నిర్ణయించారు. ఈ పదవులకు మంజూరు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

కోదాడ, హుజూర్‌నగర్ బ్లాకులలో ప్రాథమిక పాఠశాల భవనాల నిర్మాణానికి రు. 20 వేలు మంజూరు చేశారు. మునగాలపరగణా పాఠశాలల భవనాల నిర్మాణానికి స్థానిక పరికరాలకు రు. 20 వేలు మంజూరు చేశారు. జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ కె. రంగారెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ మల్లారెడ్డి శాసనసభ్యులు సభ్యుడు శ్రీ రామచంద్రారెడ్డి, హుజూర్‌నగర్ సమితి అధ్యక్షుడు శ్రీ సోంకారలు సమావేశానికి హాజరయినారు.

జిల్లా పరిషత్ పాఠశాలల విద్యపానకు ప్రభుత్వం వారి గ్రాంటు—ఇన్—ఎయిడ్ రు. 505146 లు వినియోగించేలవు ప్రతిపాదనను సంఘంవారు ఆమోదించారు.

నల్గొండ జిల్లాలో మహిళా సంక్షేమం

లంబాడీ స్త్రీలకు కుట్టు కేంద్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 8: నల్గొండ జిల్లా పరిషత్ నాలుగవ స్థాయి సంఘం సమావేశం జిల్లా కలెక్టరు శ్రీ కె. నాలయ్య అధ్యక్షతన జరిగింది. నల్గొండలో బాలల భవన నిర్మాణం పూర్తి గావించడానికి రు. 50 వేలు మంజూరు చేశారు. జిల్లాలోని అన్ని పంచాయతి సమితులలో దుస్తుల తయారీ కేంద్రాలు ప్రారంభించడానికి రు. 22170 లు మంజూరు చేశారు.

నల్గొండలోని బాలమందిర్‌లో ఆటల పరికరాలు ఖరీదు చేయడానికి వేయి రూపాయలు కేటాయించారు. లోనగిరి, నుంగునూరు కేంద్రాలకు కుట్టులు నిర్మాణం పరికరాల సమకూర్చేందుకు వాటికి వేల రూపాయలు కేటాయించారు. దేవరకొండ పంచాయతి సమితిలో లంబాడీ స్త్రీలకు కుట్టు కేంద్రాలు ప్రారంభించడానికి రు. 1278 లు కేటాయించారు.

మహిళా సంక్షేమ అధికారి, కమతారి శ్రీలు దేవి కార్యక్రమాల వివరాలు వివరించారు.

కరణ్‌సింగ్ నామినేషన్

జమ్ము, ఫిబ్రవరి 8: కేంద్ర పరిపాలనా యంత్ర శాఖామంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ ఉధంపూర్ దోడా పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి తమ నామినేషన్‌ను నేడు దాఖలుచేశారు.

అహమ్మదాబాదులో కర్ఫ్యూ ఉపసంహరణ

మామూలు పరిస్థితి

అహ్మదాబాద్, ఫిబ్రవరి 8 : అహమ్మదాబాద్‌లో కొన్ని ప్రాంతాలలో గత రాత్రి విధించిన 16 గంటల కర్ఫ్యూను నేటి మధ్యాహ్నం ఎత్తివేశారు.

రాళ్ళు రువ్వడం, గృహదహనాలువంటి సంఘటనల్లో విన్న కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూ విధించిన తరువాత ఎలాంటి అవాంఛనీయ సంఘటనా జరుగలేదని, పరిస్థితి పూర్తిగా అదుపులో ఉన్నదని పోలీసు కమిషనర్ శ్రీ ఎస్. హెచ్. సేథ్‌నా పేర్కొన్నారు.

పోలీసులు 198 మంది నిర్బంధంలోకి తీసుకున్నారు. వారిలో 107 మంది కర్ఫ్యూ ఉల్లంఘించినవారు. మిగిలిన వారు రవుడీలుగా పేర్కొనబడుతున్నారు.

కర్ఫ్యూ విధించిన గుర్తింపు కార్డులను చూపించి మిల్లు పనివారు ఉదయం షిఫ్టుకు హాజరుకావడానికి అనుమతించారు. అయితే పనివారు రావందున ఒకమిల్లు పనిచేయలేదు. మిగతా మిల్లులలో కొంతమంది పనివారు మాత్రం వచ్చారు.

కళాశాల విద్యార్థులు ప్రతిమిషన పరీక్షలకు నేడు హాజరు కాలేకపోయినారు.

శివార్లలోగల కళాశాలలకు తక్కువమంది హాజరయినందువల్ల వాటిని మూసివేశారు. పాఠశాలలను కుడా మూసివేశారు.

రాష్ట్రంలో మరికొన్ని నామినేషన్లు

గుంటూరు, ఫిబ్రవరి 8: నర్సరావుపేట లోకసభ సీటుకు ఇండిపెండెంటు అభ్యర్థిగా ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకుడు శ్రీ బోర్సలగడ్డ జోషి, సన్నాంకాంగ్రెస్‌తరఫున శ్రీ ఐ. కోటిరెడ్డి ఇవాళ కక్కడ రిటర్నింగ్ ఆఫీసరు ముందు నామినేషనులు దాఖలుచేశారు.

శ్రీ జోషి, శ్రీ కోటిరెడ్డి నామినేషనులు దాఖలు చేయడంతో ప్రముఖ నర్సరావు, కొత్త కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ సుద్దా సుందరరావు ఈ స్థానంలో తీవ్ర పోటీని నిర్మాణం కలిపి ఉంటుంది. నర్సరావుపేట నియోజకవర్గానికి ఇంకా శ్రీయుతులు ఎమ్. జి. కృష్ణారెడ్డి, నిండుపల్లి ఉమామహేశ్వరరావు, కోరాటి కోటయ్య, ఇండిపెండెంటు అభ్యర్థిగా నామినేషనులు దాఖలు చేశారు.

ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ ఎమ్. జి. కృష్ణారెడ్డి కొత్త కాంగ్రెస్ అనుయాయుడు. అంతేగాక ముఖ్యమంత్రి సోదరుడు శ్రీ కాసు వెంకటరెడ్డి స్వంత బావమరది. శ్రీ మదర్సువారి గడపిన పార్లమెంటు సమావేశంలో రాజధరణాలు, బ్యాంకుల జాతీయీకరణ సమస్యల పై వోటింగులో పాల్గొనలేదని ఆయన ఇందిరాగాంధి ప్రగతిశీల విధానాలకు అనుకూలుడు కానందున తాను పోటీ చేయవలసి వచ్చినదని శ్రీ కృష్ణారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

శ్రీ జొన్నలగడ్డ జోషి న్యాయవాది ప్రముఖ ట్రేడ్‌యూనియన్ నాయకుడు ఆయన కొద్ది రోజుల క్రితమే భారత కమ్యూనిస్టు పార్టీకి రాజీనామా చేశారు. నర్సరావుపేట ప్రాంతంలో ఆయన విరివిగా పర్యటించారు. ఈ స్థానానికి భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఎవరిని బలపరచేదీ ఇంకా నిర్ణయం కాలేదు.

కొత్త కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ మద్దిసుందరరావును ఈ స్థానానికి నిర్ణయించడం వల్ల ఆ పార్టీ కార్యకర్తలు తీవ్ర అసంతృప్తి తెలియజేశారు. శ్రీ సుందరరావుకు ముఖ్యమంత్రి అండ ఉన్నప్పటికీ ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ జోషి ప్రజాస్వామ్య పార్టీ తరఫున నిలిచి సంస్థా కాంగ్రెస్ శ్రీ కోటిరెడ్డి కానివ్వండి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవలసి ఉంటుంది.

గుంటూరు స్థానం

గుంటూరు లోకసభ సీటుకు శ్రీ ఒంగేలు పాపారావు ఇండిపెండెంటు అభ్యర్థిగా ఈ వేళ నామినేషను దాఖలు చేశారు.

నామినేషనులు గడువు ఈ రోజుతో పూర్తి అయింది. నేడు పరిశీలన జరుగుతుంది 11 వ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉంది.

ఏ ఊరులో 10 నామినేషన్లు

ఖమ్మం, ఫిబ్రవరి 8: ఖమ్మం లోకసభ నియోజకవర్గానికి దాఖలైన నామినేషన్ల పూర్తి జాబితా ఈ దిగువ యివ్వబడింది.

(1) శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణ (కొత్త కాంగ్రెసు (2) శ్రీ వి. వి. టి. తిలక్ (సభవాట కమ్యూనిస్టు పార్టీ).
(3) శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ (ఇండి)
(4) శ్రీ పిన్నమనేని రామచంద్రరావు (ఇండి)
(5) శ్రీ యర్రంశెట్టి సరిసింహారావు (ఇండి)
(6) శ్రీ టి.టి. అచ్యుతనారాయణరాజు (స్వ
(7) శ్రీ నారెళ్ల రాజా (ఇండి
(8) శ్రీ వాసి నాగేశ్వరరావు (ఇండి)
(9) శ్రీ వాసి రామారావు (ఇండి)
(10) శ్రీ వల్లి శేషయ్య (ఇండి)

నర్సరావుపేట నియోజకవర్గానికి దాఖలైన నామినేషన్ల జాబితా:
(1) శ్రీ ఎం. బి. రాజు (కొత్త కాంగ్రెసు)
(2) శ్రీ సి. హెచ్. మూర్తిరాజు (డిమ్మా)
(3) శ్రీ ఉప్పరాజు రామం (మార్క్సిస్టు)
(4) శ్రీ అల్లూరి విశ్వనారాయణ (డిమ్మా)
(5) శ్రీ మంటూరి అరుణకుమార్ (ఇండి)
(6) శ్రీ కవిపిర్రి నరసింహమూర్తి (ఇండి)
(7) శ్రీ కాజోలు బోగేశ్వరరావు (ఇండి) స్వ.వి.)

కాకినాడ నియోజకవర్గం

కాకినాడ, ఫిబ్రవరి 8: కాకినాడ పార్లమెంటు స్థానానికి ఇండిపెండెంట్‌గా శ్రీ భావరాజు సూర్యప్రకాశరావు, రాజమండ్రి పార్లమెంటు స్థానానికి ఇండిపెండెంట్‌గా శ్రీ ఎం. నారాయణరావు నేడు నామినేషన్లు దాఖలు చేశారు.

సంద్యాల

సంద్యాల లోకసభ స్థానానికి ఎస్. ఎస్. పి. కార్యదర్శి శ్రీ ఎం. వి. సుబ్బారెడ్డి, సంద్యాల మండల అధ్యక్షుడు శ్రీ బి. రామ్‌భూపాల్ రెడ్డి, శ్రీ బి. శేషయ్యరెడ్డి, మాజీ మంత్రి శ్రీ కందుల కొలబులెడ్డి, జనసంఘ అభ్యర్థి శ్రీ వి. పుల్లారెడ్డి శాస్త్రి నేడు నామినేషనులు దాఖలు చేశారు.

కర్నూలు

కర్నూలు స్థానానికి శ్రీ కె. ఎం. అన్నారి శ్రీ కె.వి. రంగనాథన్, ఎస్. ఎల్లయ్యచెట్టి, శివశింగన్నగౌడ్, ఎస్. పుల్లారెడ్డి, ఫకీర్ నామినేషను దాఖలు చేశారు.

కర్నూలు, సంద్యాలనియోజక వర్గాలకు 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. (స్వ. వి.)

బందరులో

బందరు, ఫిబ్రవరి 8 : కృష్ణాజిల్లా నుంచి లోకసభకు నేడు దాఖలైన నామినేషన్లు:

బందరు: శ్రీ మేడూరి నాగేశ్వరరావు (కొత్త కాంగ్రెసు) శ్రీ సిద్దాల కోటయ్య (ఇండి)

(కొత్త కాంగ్రెసు) శ్రీ పిల్లి సత్యనారాయణ (ఇండి) తమ పేరిట కాంచన శర్మ.

విజయవాడ : శ్రీ నాదెండ్ల సత్యనారాయణ (పాత కాంగ్రెసు

గుడివాడ : శ్రీ బలిదేవుడు, ఆశీర్వాదం (ఇండి).

నేటితో నామినేషన్ల గడువు పూర్తి అయింది. నేడు పరిశీలన జరుగుతుంది. 11 వ తేదీ వరకు ఉపసంహరణకు గడువు ఉంది.

వాలైర్ వరకు తిరుపతి ఎక్స్‌ప్రెస్: హైదరాబాదుకు అదనపు రైళ్లు

రాష్ట్ర ప్రయాణీకుల సంఘం విజ్ఞప్తి

విజయవాడ, ఫిబ్రవరి 8 : గుంటూరు ఎక్స్‌ప్రెస్‌ను బందరు వరకు, తిరుపతి ఎక్స్‌ప్రెస్‌ను వాల్తైరుకు, వాల్తైర్—కాకినాడ—తాడేపల్లిగూడెం పాసింజరును విజయవాడ వరకు పొడిగించాలని, కాకినాడ—విజయవాడ పాసింజరును కాకినాడ—విశాఖపట్నం పాసింజరుగా మార్చాలనికోరుతూ ఆంధ్రప్రదేశ్ రైల్వే ప్రయాణికుల సంఘం కార్యవర్గం తీర్మానించింది.

ఈ సమావేశం సంఘాధ్యక్షుడు శ్రీ సీకా అచ్యుతరామయ్య అధ్యక్షతన నిన్న అక్కడ జరిగింది.

కాకినాడ నుంచి హైదరాబాదుకు, వాల్తైర్ నుంచి దిల్లీకి, బొంబాయికి 30 కొత్త రైళ్లు నడపాలని కూడా కోరారు. కాకినాడ నుంచి సీ పురం విశాఖపట్నంనుంచి గుడివాడ కవిగిరి నుంచి నెల్లూరుకు, శ్రీకాకుళం స్టేషన్ నుంచి శ్రీకాకుళంకు కొత్త రైలు మార్గాలను వేయవలసి అధికారులను కోరుతూ మరో తీర్మానం చేశారు.

రైల్వే రెస్టారెంట్‌లలో సరసరా చవ్వన్నీ ఆహార పదార్థాలకు లెక్కల లేదని తిరుగుతున్నారని, దీనిని మెరుగు పరచడానికి కొన్ని ప్రమాణ హోటళ్ల యజమానులకు ఆహార పదార్థాల పరిశీలన సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని కూడా కోరారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. కృష్ణజీ మాట్లాడుతూ ప్రయాణికుల కోర్కెల పట్ల రైల్వే అధికారుల నిర్లక్ష్యం గా మారుతున్నారని, కొత్త మండలం వచ్చినప్పుడు పరిస్థితిలో మార్పులేదని విమర్శించారు.

సికింద్రాబాద్ రామచంద్రరావు కొన్ని రైళ్ల మార్గాల నిర్మాణాని కింద ఇంటర్ సిటీ రైళ్ల మార్గాలను కూడా వేయవలసి ఉన్నదని అన్నారు.

డాక్టర్ కె. సీతారామారావు బందరు నుంచి పురిగడ్డ సిదిగా రైల్వే కొత్త రైలుమార్గం వేయాలని కోరారు.

శ్రీ వై. సూర్యనారాయణ మాట్లాడుతూ విజయవాడ పైపు రాజమండ్రి నుంచి రాత్రి గోదావరి ఆర్థిక రైలుతప్ప రాజమండ్రి, విజయవాడల మధ్య వియోజనాలకు పరిశీలన అధికం చేయాలనికోరారు.

శ్రీ వి. బాలరాజు, శ్రీ ఎస్. రామచంద్రరావు, శ్రీ కె. కృష్ణమూర్తి, శ్రీ టి. దేవేంద్రరావు కూడా మాట్లాడి సూచనలు చేశారు.

శ్రీ టి. సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

—o:o—

కలకత్తా లో పి. పి. ఐ. నాయకుని దారుణ హత్య

కలకత్తా, ఫిబ్రవరి 8: జాదవ్ పూర్ ప్రాంతంలోని జాన్సన్‌రోడ్ పి. పి. ఐ. కమిటీ ఈ కార్యదర్శి శ్రీ నితాయ్ ముఖర్జీ కొందరు దుండగుల చేతి ఆదేయం నారుబంగా హత్య చేశారు. నిన్న మార్కెట్టు పోలీ మధ్యాహ్నం అరగంటలో జరిగింది.

ఈ దుండగులు శ్రీ ముఖర్జీ ఇంటిలో పోలీసులుగా వేషాలతో నిన్న దాడి చేసి ఇంటిలోకి వారిపై బాంబులు విసిరారని, ముఖర్జీ కత్తి పోట్లకు గురి చేశారని అయితే వెంటనే మరణించాడని, ఆయన భార్యకు గాయాలు తగిలాయని సమాచారం తెలిసిందని శ్రీ అశోక్ వర్మ తెలియజేశారు.

ఈ దారుణ తెలుగువారైన పి. పి. ఐ. నాయకుడు శ్రీ కంద్రదత్ మిత్ర ప్రభృతులు శ్రీ ముఖర్జీ ఇంటికి నిన్న వచ్చారు. ఈ సంఘటనను ఖండిస్తూ వారు ఒక ప్రకటన చేశారు.

శ్రీ ముఖర్జీ వయస్సు 26 సంవత్సరాలు. వివాహం అయి పిల్లవాడు కలిగి ఉన్నారు.

పాక్ హైకమీషన్

గుజరాత్ నుండి ఎన్నికలలో మితవాదకమ్యూనిస్టులవిరమణ

రాష్ట్రంలో పరిస్థితి

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 8: గుజరాత్ నుండి లోకసభకు గల 24 స్థానాలకు మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి ఒక్కరు కూడా పోటీ చేయడం లేదు. 118 మంది పోటీ చేస్తున్నారు.

భావనగర్ నియోజక వర్గం నుండి మితవాద కమ్యూనిస్టు అభ్యర్థిగా నామినేషను దాఖలు చేసిన శ్రీమతి నిరుబెన్ మెహతా పోటీనుండి ఉపసంహరించుకున్నారు. ఆ నియోజకవర్గం నుండి గుజరాత్ ఆర్థిక మంత్రి శ్రీ జయంత్ మెహతా అధికార కాంగ్రెస్ టికెట్ పై పోటీ చేస్తున్నారు.

మాంత్రీ (తిరువు) నియోజకవర్గంనుండి శ్రీ చగన్‌బాయ్ పాటేల్ పోటీ నుండి విరమించుకున్నారు.

అధికార కాంగ్రెస్ అభ్యర్థి భావనగర్ పి. సి. సి. కన్వీనర్‌ల అభ్యర్థనపై తాను పోటీనుంచి విరమించుకోవడం జరిగిందని శ్రీమతి నిరుబెన్ మెహతా ఆమె భర్త శ్రీ సుబోధ్ మెహతాలు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. అభివృద్ధి నిరోధకం పోటీచేయడానికి తమకు సహకారం యివ్వ వలసిందిగా అధికార కాంగ్రెసు అభ్యర్థి భావనగర్ డి. పి. సి. కన్వీనరులు కోరారన్నారు.

సూరత్ నియోజక వర్గంనుండి సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ పోటీచేస్తున్నారు. అధికారకాంగ్రెసు టికెట్‌పై శ్రీ గోవర్ధనదాస్ చోక్సీవాలా పోటీ చేస్తున్నారు.

స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ ఎం. ఆర్. మసాని రాజకోట నియోజకవర్గంనుండి పోటీ చేస్తున్నారు. గోధ్రా నియోజక వర్గంనుండి ఆయన రెండుసార్లు ఎన్నికయి ఉన్నారు. అక్కడనుండి అధికార కాంగ్రెసు టికెట్‌పై శ్రీ మనస్యామ పి జా పోటీ చేస్తున్నారు. రాజకోటనుండి ఎనిమిది మంది పోటీ చేస్తున్నారు.

అమ్రేలి నియోజక వర్గం నుండి మాజీ ముఖ్యమంత్రి, ప్రముఖ విద్యావేత్త, రాజకీయవేత్త డాక్టర్ జీవరాజ్ మెహతా పోటీ చేస్తున్నారు. డాక్టర్ మెహతాతో పోటీ చేస్తున్నవారిలో సంస్థా కాంగ్రెసు బలపరుస్తున్న ఇండిపెండెంట్ అభ్యర్థి ఒకరు ఉన్నారు.

జి. పి. సి. సి. అధ్యక్షుని సతీమణి శ్రీమతి జయదేవ్‌షా సంస్థా కాంగ్రెసు అభ్యర్థిగా నిర్ణయించడం జరిగింది. అధికార కాంగ్రెసు అభ్యర్థి అయిన డాక్టర్ మెహతాతో స్థానికుడయిన అభ్యర్థి పోటీ చేయాలన్న అభిప్రాయం పై ఆమె పోటీనుండి విరమించినట్లు వస్తున్నదని తెలుస్తున్నది.

పాకిస్థాన్‌లో భారత మాజీ-రాయబారి శ్రీ కె. కె. దేశాయ్ జబల్‌పూర్ నియోజక వర్గంనుండి పోటీ చేస్తున్నారు. 1967లో ఆయన గెలుపొందారు.

కాంగ్రెస్ నాయకత్వంతో ఏర్పడిన అభిప్రాయ భేదాలవల్ల శ్రీ దేశాయ్ స్వతంత్రపార్టీలో రాజీనామా చేశారు. ప్రస్తుతం సంస్థా కాంగ్రెసు టికెట్‌పై పోటీచేస్తున్నారు. సురేంద్రనగర్‌నుండి ధారాంగధర మహారాజ మేజర్‌జెనరల్ మాజీ మహారాజుల తరపున పోటీ చేస్తున్నారు. అక్కడనుంచి అధికార కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీ రశిక్‌లాల్ పారిక్ పోటీ చేస్తున్నారు.

జలోడానుండి శ్రీ ఫతేసింగ్ గైక్వాడ్ పోటీ చేస్తున్నారు. పి. ఎస్. పి. నాయకుడు శ్రీ పరత్ మెహతా ఆ స్థానంనుంచి పోటీ చేస్తున్నారు. అధికార కాంగ్రెసు అక్కడ అభ్యర్థిని పెట్టలేదు. పి.ఎస్.పి.అభ్యర్థినిబలపరుస్తున్నది.

అహమ్మదాబాద్ నియోజకవర్గం నుండి శ్రీ ఇంద్రూలాల్ యాజ్నిక్ పోటీ చేస్తున్నారు. సంస్థా కాంగ్రెసు అభ్యర్థిగా మాజీ మేయర్ శ్రీ జయకృష్ణ హరివల్లభదాస్‌పోటీ చేస్తున్నారు.

రద్దయిన లోక్‌సభలోని 19 మంది సభ్యులుతిరిగి పోటీ చేస్తున్నారు. వారిలో ఇద్దరు ఆనంద్ నియోజకవర్గంనుండి ముఖాముఖి పోటీ చేస్తున్నారు.

బనస్కాంతా నియోజక వర్గం నుండి సంస్థాకాంగ్రెసు నాయకుడు శ్రీ ఎస్. కె. పాటిల్ పోటీ చేస్తున్నారు. దాహోయ్ నియోజక వర్గం నుండి సంస్థా కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ ఫనూభాయ్‌పటేల్ పోటీ చేస్తున్నారు.

దస్‌క్రోయి నియోజక వర్గంనుండి గుజరాత్ స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ హెచ్. ఎం. పటేల్ పోటీ చేయనున్నారు.

—:o:—

దక్షిణ బొంబాయి నియోజకవర్గం

తీవ్రమైన పోటీ తప్పనిసరి

బంబాయి, ఫిబ్రవరి 8 : దక్షిణ బొంబాయి నియోజకవర్గంలో పోటీ ఈసారి కూడా చాలా తీవ్రంగా జరిగే సూచనలు కనపడుతున్నాయి. 1967 లో అప్పటి రైల్వేమంత్రి శ్రీ యస్. కె. పాటిల్ కోడి పోయిన స్థానం యిది. ఈసారి ఇక్కడనుంచి 10 మంది పోటీలోనున్నారు. ఈసారి పోటీ చెస్తున్నారు.

నాలుగు పార్టీల ఫ్రంట్ అభ్యర్థిగా శ్రీ జార్జ్ ఫెర్నాండెజ్ లోక్ సభాధ్యక్షుడు పోటీ చేస్తున్నారు.

కొత్త కాంగ్రెస్ అభ్యర్థిగా డాక్టర్ యస్. యస్. కె. లాన్ పోటీ చేస్తున్నారు.

ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శ్రీ నవల్ టాటా ఇండిపెండెంటుగా పోటీ చేస్తున్నారు. ఈయనకు అనుకూలంగా శ్రీ మీనూమసానీ ఉపసంహరించుకున్నారు. అని ప్రకటించారు. ఇదిగాక మరో 7 ఉపసంహరణలు కూడా నేడు జరిగాయి.

శ్రీ పాటిల్ బనస్కాంతనుంచి పోటీ చేస్తున్నారు. 1968 లో ఆయన అక్కడ ఉప ఎన్నికలోనెగ్గారు.

బొంబాయిలోని తతిన్మా నియోజక వర్గంలో 11 :మంది ఉపసంహరించుకోగా 3 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు

రెండు నామినేషన్లు అందులో ఒకటి నేతాజీ సుభాష్ పేరిటవున్నది. విరాకరించబడ్డాయి.

శివసేన కూడా ఈ సారి రాజకీయ రంగంలో దిగింది. ఇరువురు అభ్యర్థులను నిలబెట్టింది. వీరిలో ఒకరు మనోహర్‌జోషి. ఇంకా రంగంలో ఆర్. డి. భండారి (కొత్త కాంగ్రెస్) జి. డి. పెంగాక్రిజిఆర్. సి. ఇ. పెంబర్‌గాడే (గ్రూపు)

బొంబాయి సెంట్రల్‌లో శ్రీ జనిముగ్గురు ఇండిపెండెంట్‌లను ఎదుర్కొంటారు.

మరో శివసేన అభ్యర్థి శ్రీ దత్తా పవన్ ఈసారికొత్తకాంగ్రెస్ అభ్యర్థి సేల్‌బాయ్ అబ్దుల్ కాదర్ మూ 6 గురు పోటీ పడుతున్నారు.

నాలుగు బొంబాయిలుంచి శివసేన అభ్యర్థులు జెనరల్ కరియప్ప పోటీచేస్తున్నారు. ఈయనకు పోటీగా పుష్ప వారిలో ప్రముఖులు శ్రీయుతులు రాజా కుంజిన్ని మనోహర్ కొట్టాల్‌లున్నారు

నగరంలో సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి ఒకరే. డాక్టరు శాంతి పటేల్. ఆయనకు కొత్తకాంగ్రెస్— శ్రీ హెచ్ ఆర్ గోఖలే పోటీ చేస్తున్నారు.

జనసంఘం "గ్రేటర్ బొంబాయి పరిధిలో ముగ్గురు అభ్యర్థులను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం చర్చలు కుదరనందువల్ల ఉపసంహరించింది.

వారి పేర్లు భవి: వినోద్ గుప్తా (దక్షిణ బొంబాయి) జి. బి. కాబిట్ కార్పొరేటరు మంత్రి.

—

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 8 : గుజరాత్‌లో లోక్‌సభకు జరిగే ఎన్నికలలో వివిధ పార్టీల అభ్యర్థులతో సమాన సంఖ్యలో ఇండిపెండెంట్లు కూడా పోటీ చేస్తున్నారు. వీరి సంఖ్య 59గా ఉంది.

యు. పి. ముఖ్యమంత్రిగా సింగ్ కొనసాగింపు

సంస్థా కాంగ్రెస్ నాయకుల నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 : లోక్ సభ ఎన్నికలు జరిగే వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా శ్రీ టి. ఎన్. సింగ్ కొనసాగించనున్నట్లు సంస్థా కాంగ్రెస్‌కు చెందిన యు. పి. అగ్రనాయకులు నేడు నిశ్చయించినట్లు తెలిసింది.

శ్రీ సింగ్ రాజీనామా లుఖ్నో, కార్తదిల్ నాయకునిగాని, శ్రీ చరణ్‌సింగ్‌నుగాని గవర్నర్ ఆహ్వానించక పోవచ్చునని వీరు భావించారు.

ఈ సమావేశానికి శ్రీ సింగ్, ఎస్. ఎస్.పి. నాయకుడు శ్రీ రాజనారాయన్, సంస్థా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జలబ్‌గ్రు యు. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ బనర్జీదాస్, సంస్థా కాంగ్రెసు కార్యదర్శులు శ్రీ ఎస్. డి. సిద్దీకి అలీ పాజరయ్యారు.

వారి నాయకులకు పరిస్థితిని వివరించి, వారితో అంగీకారయోగ్యమైన పరిష్కారానికి రావలసిందని శ్రీ సింగ్‌కు యు. పి. నాయకులకు సలహా ఇచ్చారు.

—:o:—

శ్రీమతి గాంధీతో ముగ్గురు పోటీ

రాయ్‌బరేలీ, ఫిబ్రవరి 8 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి రాయ్ బరేలీ నియోజకవర్గంలో ప్రజాస్వామ్య ఫ్రంట్ అభ్యర్థి సంయుక్త సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ రాజ్ నారాయణ మరి ఇద్దరు ఇండిపెండెంట్లతో పోటీ చేయనున్నారు. ఇక్కడ నామినేషనులు వేసిన వారిలో ఒక్క ఇండిపెండెంటు మాత్రమే అభ్యర్థిత్వాన్ని ఉపసంహరించుకున్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి 1967 లో ఇక్కడనుంచి ఎన్నికైనారు. అంతకు ముందు 1952 నుంచి 1960 వరకు ఆమె భర్త కీర్తిశేషుడు ఫిరోజ్‌గాంధి ఈ నియోజక వర్గం ప్రతినిధిగా వున్నారు.

అమేఠీలో ఇప్పుడు పోటీచేస్తే శ్రీ రాజ నారాయన్ కాక ఇద్దరి ఇండిపెండెంట్ల పేర్లు ఇవి : శ్రీ రామేశ్వర గుప్తా మావన్, స్వామి అద్వయానంద్.

—:o:—

నాగోల్‌లో గ్రామ దళాల ప్రవేశం: పాకిస్థాన్ లాన్ దండయాత్ర

టోక్యో, ఫిబ్రవరి 8 : గురువారమునాడు వాయువ్య దక్షిణ వియత్నాంలో కేంద్రీకృతమై ఉన్న 30 వేలమంది పైగా అమెరికన్ దళాలు లావోస్ దక్షిణ ప్రాంతంలో ప్రవేశించాయి అని పాథెట్ లావోస్ సంస్థ పేర్కొన్నది.

అయిదారువేలమంది దక్షిణ వియత్నామీ దళాలు వారం రోజుల క్రితం దక్షిణ లావోస్‌లో ప్రవేశించాయని జపాన్ పత్రిక ఒకటి ప్రకటించింది.

లాహోర్‌లో భారత విమానాన్ని ధ్వంసం చేసినందుకు నిరసనగా ఢిల్లీ విద్యార్థులు పాకిస్థాన్ హైకమిషనర్ కార్యాలయం వద్ద జరిపిన ప్రదర్శనలలో ఒక దృశ్యం.

మాటూరు, పేట, ఎర్రపాలెం గ్రామాలకు విద్యుచ్ఛక్తి

ఖమ్మం, ఫిబ్రవరి 8: ఖమ్మం జిల్లా ముదిర నియోజకవర్గంలోని మాటూరు, పేట, యర్రుపాలెం గ్రామాలలో విద్యుత్ ఏర్పాటుకు ఇరిగేషను మంత్రి శ్రీ ఎన్. సిద్ధారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

వ్యవసాయోత్పత్తుల పెంపుదలకు విద్యుత్ సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా ఆయా సభలలో మంత్రి సిద్ధారెడ్డి గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ బి. మధుసూధనరావు అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ డి. వెంకయ్య ప్రసంగించారు.

విధానపురంవద్ద అప్రోచ్ రోడ్డుకు మంత్రి ప్రారంభోత్సవం జరిపారు. ఇంగలిలో పంచాయితీ ఘర్‌కు ప్రారంభోత్సవం గావించారు. భీమవరంలో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవం గావించారు.

యర్రుపాలెం పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవానికి మంత్రి హాజరయినారు. విద్యా సమర్పార్జన బాగా చేయాలని ఆయన హితవు చెప్పారు.

గంగదేవిపాడువద్ద కాల్వలేరు ఆనకట్ట పనిని తనిఖీ చేశారు.

—

ప్రతి రైతులకు పరపతి సౌకర్యం

కప్పూరు సమితిలో ఋణాల పంపిణీ

నెల్లూరు, ఫిబ్రవరి 8:-పోతిరెడ్డిపాలెంలో 58 మంది రైతులకు కృష్ణప్రత్తికిగాను రు. 38 వేల మేరకు ఋణాలను కోఊరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కె. ప్రకంకట రామారెడ్డి పంపిణీ చేశారు. కోఊరు స్టేటు బ్యాంకువద్ద ఏర్పాటు చేసిన ఉత్సవంలో ఈ ఋణాల పంపిణీ చేశారు.

స్టేటుబ్యాంకు ఏజెంటు శ్రీ సి. వి. రామస్వామి అహూతులకుస్వాగతం చెప్పారు. ఋణాలను సద్వినియోగం చేసి సైరు తిరిగి చేతికి రాగానే తిరిగి చెల్లించవలసిందిగా రైతులను కోరారు. ఎకరాకు రు. 540 ల చొప్పున రు. 58 వేలు మంజూరయిందని అయితే మొదటి దఫాకు గాను రు. 38 వేలుయివ్వడం జరిగిందని మిగతా మొత్తం 1971 మార్చి రెండవ వారంలో రైతులకు చెల్లిస్తామని చెప్పారు.

బి. డి. ఒ. శ్రీ పి. వి. సుబ్బారెడ్డి, వ్యవసాయ విస్తరణాధికారి శ్రీ జి. వి.గోపాల రెడ్డి మాజీసర్పంచ్ శ్రీ టి. వెంచురెడ్డిలు ప్రసంగించారు.

శ్రీ పి. శ్రీనివాసులు వందన సమర్పణ చేశారు.

—

అల్లుని కత్తిపోటుతో అత్త మృతి

భద్రాచలంలో దారుణ సంఘటన

భద్రాచలం, ఫిబ్రవరి 8 : అల్లుడు కత్తితో పొడిచి గాయపరచగా సుబ్బారావు అనే వ్యక్తి భార్య శ్రీమతి పెద్దమ్మ ఇక్కడి ఆసుపత్రిలో గతరాత్రి మరణించారు.

నూనె సుబ్బారావును, ఆయన తల్లి శ్రీమతి నాగరత్నంను ఆ వ్యక్తి పొడిచాడు. వారు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

నిందితుడు పరారయినట్లు తెలుస్తున్నది. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

—

కృష్ణాజిల్లా పంచాయతీరాజ్ ఛాంబరు కార్యవర్గం

బందరు, ఫిబ్రవరి 8: కృష్ణాజిల్లా పంచాయతీరాజ్ ఛాంబరు కార్యవర్గం ఎన్నికలు జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు అధ్యక్షతలో జరిగాయి. శ్రీ ఎ.వి.సుబ్రహ్మణ్యం (గుడివాడుసమితి అధ్యక్షులు అధ్యక్షులు, శ్రీ సూరనేని పద్మనాభయ్య (పెడసనగల్లు) ఉపాధ్యక్షులు, వి. సన్యాసిరాజు (ఎండూరు) కార్యదర్శి, సభ్యులుగా కె. సుబ్బారావు (గోపీసేనిపాలెం), బూరగడ్డ వాయుసందన (అవనిగడ్డ), గడ్డే వెంకట సత్యనారాయణ (అవనిగడ్డ), మొక్కపాటి వెంకటేశ్వరరావు (నందిగామ సమితి అధ్యక్షులు) జరిగాయి.

శ్రీ పాటిల్ బనస్కాంతనుంచి పోటీ చేస్తున్నారు. 1968 లో ఆయన అక్కడ ఉప ఎన్నికలోనెగ్గారు.

బొంబాయిలోని తతిన్మా నియోజక వర్గంలో 11 :మంది ఉపసంహరించుకోగా 3 మంది అభ్యర్థులు పోటీలో మిగిలారు

రెండు నామినేషన్లు అందులో ఒకటి నేతాజీ సుభాష్ పేరిటవున్నది. విరాకరించబడ్డాయి.

శివసేన కూడా ఈ సారి రాజకీయ రంగంలో దిగింది. ఇరువురు అభ్యర్థులను నిలబెట్టింది. వీరిలో ఒకరు మనోహర్‌జోషి. ఇంకా రంగంలో ఆర్. డి. భండారి (కొత్త కాంగ్రెస్) జి. డి. పెంగాక్రిజిఆర్. సి. ఇ. పెంబర్‌గాడే (గ్రూపు)

బొంబాయి సెంట్రల్‌లో శ్రీ జనిముగ్గురు ఇండిపెండెంట్‌లను ఎదుర్కొంటారు.

మరో శివసేన అభ్యర్థి శ్రీ దత్తా పవన్ ఈసారికొత్తకాంగ్రెస్ అభ్యర్థి సేల్‌బాయ్ అబ్దుల్ కాదర్ మూ 6 గురు పోటీ పడుతున్నారు.

నాలుగు బొంబాయిలుంచి శివసేన అభ్యర్థులు జెనరల్ కరియప్ప పోటీచేస్తున్నారు. ఈయనకు పోటీగా పుష్ప వారిలో ప్రముఖులు శ్రీయుతులు రాజా కుంజిన్ని మనోహర్ కొట్టాల్‌లున్నారు

నగరంలో సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి ఒకరే. డాక్టరు శాంతి పటేల్. ఆయనకు కొత్తకాంగ్రెస్— శ్రీ హెచ్ ఆర్ గోఖలే పోటీ చేస్తున్నారు.

జనసంఘం "గ్రేటర్ బొంబాయి పరిధిలో ముగ్గురు అభ్యర్థులను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించింది. ప్రజాస్వామ్య పద్ధతుల ప్రకారం చర్చలు కుదరనందువల్ల ఉపసంహరించింది.

వారి పేర్లు భవి: వినోద్ గుప్తా (దక్షిణ బొంబాయి) జి. బి. కాబిట్ కార్పొరేటరు మంత్రి.

—

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 8 : గుజరాత్‌లో లోక్‌సభకు జరిగే ఎన్నికలలో వివిధ పార్టీల అభ్యర్థులతో సమాన సంఖ్యలో ఇండిపెండెంట్లు కూడా పోటీ చేస్తున్నారు. వీరి సంఖ్య 59గా ఉంది.

కాకినాడలో పశు ప్రదర్శన

మంత్రి రామలింగరాజుచే బహుమతి ప్రదానం

కాకినాడ, ఫిబ్రవరి 8 : దక్షిణ ప్రాంత పశు, కోళ్ళ ప్రదర్శన యిక్కడ జనవరి 31న ప్రారంభమైంది. మొన్నటితో ముగిసింది.

దేవాదాయశాఖమంత్రి శ్రీ దుద్రరాజ రామలింగరాజు బహుమతి ప్రదానం గావించారు. అటవీ శాఖమంత్రి శ్రీ పాగి సూర్యనారాయణరాజు అధ్యక్షత వహించారు.

పశు సంవర్ధకశాఖ డైరెక్టరు డాక్టర్ బి. ఎ. షిరాజీ స్వాగతం చెప్పారు. సంకర జాతి పశు సంపద ప్రాధాన్యాన్ని వివరించారు.

గుడ్వవల్లేరుకు చెందిన శ్రీ వల్లభనేని రంగయ్యగారి ఆవు 24 గంటలలో 16 లీటర్ల పాలు యిచ్చి ప్రథమ బహుమతి పొందింది. రు 1150 నగదు బహుమతి కూడా యిచ్చారు.

మండపేటకు చెందిన శ్రీ తెగుళ్ళ నరసయ్యగారి ఆవుకు మొదటి బహుమతి లభించింది. రు 1150 నగదు బహుమతి కూడా యిచ్చారు.

జాయింట్ డైరెక్టరు శ్రీ పి. ఎస్. రావు నివేదికను చదివారు.

54 రకాల 196 పశువులు, 18 రకాల 285 కోళ్లు ఆరు పందులు, 221గొర్రెలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. మొత్తం 17 వేల రూపాయిలు డైరెక్టరేటు వారు బహుమతులుగా పంచిపెట్టారు. ఇవిగాక కప్పులు సర్టిఫికేటులు యిచ్చారు.

అఖిల భారత పశు ప్రదర్శన మార్చిలో పంజాబ్‌లో గాని హర్యానాలోగాని జరుగుతుందని చెప్పారు. జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ ఎ. జె. కృష్ణ కృతజ్ఞతలు సమర్పించారు.

కపిలేశ్వరపురం సమితి అధ్యక్షురాలు శ్రీ బి. రాజరాజేశ్వరమ్మగారి పశువులకు రెండు బహుమతులు లభించాయి. రు 450 నగదు బహుమతిగా లభించింది.

ఎర్లపాడెంలో నుండపేటకు చెందిన శ్రీ వి. వి. ఎస్. చౌదరి జతకు మొదటి బహుమతి లభించింది. పందులు, కుక్కలు, గొర్రెలులో మేలురకాల వాటికి కూడా బహుమతులు యిచ్చారు.

ఆహార వ్యవసాయ శాఖ కార్యాలయం సమాజాభివృద్ధి సహకార, కార్యాలయాల దక్షిణ ప్రాంతం పశుకోళ్ల ప్రదర్శన సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ ప్రదర్శన ఏర్పాటయింది.

—:o:—

నల్లొండలో పాలిటెక్నిక్

జిల్లా ఉద్యోగసమితి సంఘం అభ్యర్థన

నల్గొండ, ఫిబ్రవరి 8 : నల్గొండ జిల్లా ఉద్యోగ సమితి సంబంధించిన జిల్లా సంఘం ఇటీవల సమావేశమైంది. నల్గొండలో పాలిటెక్నిక్ ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. డిల్లు ఉపాధ్యాయుల శిక్షణ, సంగీతం టీచర్ల శిక్షణ తరగతులను ప్రారంభించవలసిందిగా విద్యాశాఖ డైరెక్టరును కోరారు. ఈ విషయములో కృషి చేయడానికి శ్రీ టి. వి. రంగారావు, శ్రీ రాజరత్నం (మునిసిపల్ కమిషనర్) లను నామినేట్ చేశారు.

—:o:—

కపిలేశ్వరపురం సమితిలో రంగవలి పోటీ

కాకినాడ,ఫిబ్రవరి8: కపిలేశ్వరపురం పంచాయితీ సమితి ఆధ్వర్యంలో రంగోలి పోటీలు నిర్వహించారు. 800 మంది మహిళలు, బాలికలు పోటీలో పాల్గొన్నారు.

సమితి అధ్యక్షురాలు శ్రీ బి.రాజరాజేశ్వరమ్మ బహిరంగ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ టి. బుల్లయ్య, శ్రీ వి. రామారావు, శ్రీ సి. రాదుకృష్ణారావు ప్రసంగించారు.

నిజేరుకుసెండికప్పులను పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎస్. బి. సి. బి. కె. సత్యనారాయణరావు అందజేశారు.

బి.డి.ఒ. శ్రీ ఆర్.వి.ఎస్. సూర్యనారాయణ రాజు వందన సమర్పణ చేశారు.

శ్రీకాకుళంలో కవిసమ్మేళనం

జిల్లా పౌరసంబంధ అధికారిచే ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8 : ఉత్తమ సాహిత్యం, మంచి రచయితలు దేశానికి అవసరమని విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ పి. కృష్ణమూర్తినాయుడు జిల్లా పౌరసంబంధాల శాఖవారు శ్రీకాకుళంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనానికి ప్రారంభోత్సవం గావిస్తూ చెప్పారు.

పౌరబాధ సాహిత్యం నుంచి విద్యార్థుల దృష్టిని మళ్ళవలసిన ఆవశ్యకత కలదన్నారు.

తమ సాహిత్యం ద్వారా ప్రజలకు క్రమశిక్షణ అలవరచవలసిందిగా రచయితలను అధ్యక్షత వహించిన శ్రీ జి. శ్రీరాములును అన్నారు.

సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా రచనలు సాగాలని సాహిత్య అకాడమీ సభ్యులు శ్రీ ఎ. ఎల్. నారాయణాచార్యులు రచయితలను కోరారు. సమాజాభివృద్ధి వంటి వాటిని ప్రజలు చదవాలని శ్రీ పి. రామస్వామి నాయుడు కోరారు.

వక్తృతులు ఎం. కృష్ణమూర్తి, డి. చిన్నికృష్ణ, బి. జి. కృష్ణమూర్తి, ఎం. సత్యం టి. భానుమూర్తి, బి. పి. ఆర్. శాస్త్రి, ఎ. రామశర్మలు గేయ లను చదివారు.

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ టి. ప్రకాశరావు స్వాగతం చెప్పారు. కవులను, వక్తలను మంత్రి జిల్లాపరిషత్ అధ్యక్షుడు కాలువలతో సత్కరించారు.

శ్రీ ఎ. వి. రమణ వందన సమర్పణ చేశారు.

—:o:—

కె. సత్యనారాయణ మృతి

ఆలుకు, ఫిబ్రవరి 8 : కాట్రాపులపల్లి సుబ్బారావు కుమారుడు ఎం. బి. బి. ఎస్. విద్యార్థి శ్రీ సత్యనారాయణ మూడవ తేదీ రాత్రి మరణించాడు.

ఒంగోలు కొండకు ఘాట్ రోడు

ఒంగోలు, ఫిబ్రవరి 8: ఒంగోలు కొండపైగల హిల్ కాలనీ జేరడానికి ఏర్పాటు చేసిన ఘాట్ రోడ్డుకు మధ్యరకం ఇరిగేషన మంత్రి శ్రీ ఆర్. నారపరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు.

బహిరంగ సభకు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య అధ్యక్షత వహించారు.

జిల్లా అధికారులకు గృహాలు నిర్మించడం జరుగుతుందని మంత్రి శ్రీనారపరెడ్డి చెప్పారు. మంత్రి శ్రీ పి. అంకినీడు ప్రసాదరావు కూడా ప్రసంగించారు. (స్వ. వి.)

—:o:—

విజయనగరం జూనియర్ ఛాంబర్ కార్యవర్గం

విజయనగరం, ఫిబ్రవరి 8: విజయనగరం జూనియర్ చేంబర్ సమావేశమయి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సభకు శ్రీ భాగ్ మిర్యూరీ అధ్యక్షత వహించారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ప్రొఫెసర్ శ్రీ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు ముఖ్యఅతిథిగావిచ్చేశారు.

శ్రీ పి. ఎస్. ఎస్. ఆర్. గజపతిరాజు మాజీన అధ్యక్షులుగాను, శ్రీ డి. ఎస్. ప్రసాద్ కార్యదర్శిగాను, శ్రీ జి. వి. నాయక్ కోశాధికారిగాను ఎన్నుకోబడ్డారు. వీరు గాక మరి ఆరుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

శాసన సభ్యులు శ్రీ పి. వి. జి. రాజు కూడా సమావేశానికి ఆహ్వానింపబడి సత్కరించబడినారు. (స్వ. వి.)

—:o:—

బడేపురంలో పాఠశాల భవనం

తాడికొండ, ఫిబ్రవరి 8. తాడికొండ సమితిలోని బడేపురం గ్రామంలోని శ్రీమతి తుమ్మల శీతారమ్మ సమితి ప్రాథమికపాఠశాభవనానికి ఆర్థ్రగ్రాంటు క్రింద రు. 10 వేలు, వైకుంఠపురం, బడేపురం గ్రామాలలోని హరిజన కాలనీలలోనూ, నిజముక్కల, నెక్కల్లు గ్రామాలలోను మంచి నీటిబావులను ఒక్కొక్కదానికి రు. 4 వేలు, రాయపూడి నుండి కృష్ణా కరకట్టవరకూ గల సమితి రోడ్డుకు రు. 10 వేలు, అమరావతి వ్యవసాయ పరిశోధన సంస్థకు అప్రోచ్ రోడ్డుకు రు. 15 వేలు మంజూరు చేస్తూ సమితి అర్థికస్థాయీ సంఘంలో తీర్మానించారు. సమితి అధ్యక్షురాలు శ్రీ పాలిశెట్టి అప్పారావు అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశం ఇటీవల జరిగింది. బి. డి. ఒ. శ్రీ జి. గంగారావు ఎజెండాలోని అంశాలను వివరించారు.

వచ్చే ఎన్నికలలో ఏ పార్టీకి మెజారిటీ రావడం అసాధ్యం

—జగజీవన్ నాయకుని వివరణ

బెంగుళూరు, ఫిబ్రవరి 8 : లోక్ సభకు జరగనున్న మధ్యంతర ఎన్నికలలో ఏ రాజకీయ పక్షమైనా స్పష్టమైన మెజారిటీ కాని, లేక సమీప మెజారిటీని గాని పొందడం అసాధ్యమని ఢిల్లీ ప్రదేశ్ జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అదవాని నేడిక్కడ అన్నారు.

ఆయన ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ఏకపక్ష ప్రభుత్వ స్థాపన ఈ ఎన్నికలలో ప్రధాన సమస్యగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చూపగోరుతున్నదని, వాస్తవానికి ఇది సమస్య కాదని అన్నారు.

ఇది పోటర్లను మోసగించడానికి చేసే ప్రయత్నమని, ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో ఏ పార్టీగాని స్పష్టమైన మెజారిటీ పొందడం అసాధ్యమని ప్రధానికి, ఆమె పార్టీకి తెలుసునని ఆయన అన్నారు.

వచ్చే మార్చి మధ్యకాలంలో రాష్ట్రపతి ప్రమాణ స్వీకారం చేయించే కొత్త ప్రభుత్వం సంకీర్ణ ప్రభుత్వం కాగలదనడంలో ఎలాంటి సందేహం లేదని శ్రీ అదవాని అన్నారు.

అందువల్ల పోటరు ముందు ఉన్నది ఒక పార్టీ ప్రభుత్వమా, బహుపక్ష ప్రభుత్వమా అన్న సమస్య కాదని, రెండు ప్రత్యామ్నాయ సంకీర్ణ ప్రభుత్వాలలో దేనిని ఎన్నుకోవాలన్నది సమస్య అని ఆయన అన్నారు.

సంస్థా కాంగ్రెసు, స్వతంత్రపార్టీ, ఎస్. ఎస్. పి., జనసంఘం, ఇతర వ్యక్తులలో కూడినది ఒక సంకీర్ణ మని పిలిచి కొన్ని అభిప్రాయ బేధాలు వున్నా, జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్యానికి వీరు కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు.

కొత్తకాంగ్రెసు నాయకత్వాన వితవాద కమ్యూనిస్టులు, ముస్లింలీగ్ వంటి పార్టీలతో కూడినది మరొక సంకీర్ణమని, దేశంమట్టు ఈ రెండవ కమ్యూనిస్టు, ముస్లింలీగ్ పార్టీల విధేయత కంటిన్ కగలదని ఆయన అన్నారు. వీరిలో తమకు ఏదికావాలో ప్రజలు నిర్ణయించుకోవలసి ఉన్నదన్నారు.

ఎన్నికల చట్టాన్ని ఉల్లంఘిస్తే జైలు

మైసూరు ఎన్నికల ప్రధానాధికారి హెచ్చరిక

బెంగుళూరు, ఫిబ్రవరి 8 : ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు ముద్రణకు సంబంధించి ప్రజా ప్రతినిధుల చట్టాన్ని ఉల్లంఘించిన వారికి ఆరు మా

గంటల పంచాంగం

శ్రీ సాధారణనామ సం. మాఘ శుద్ధి చతుర్దశి

1971వ సం. ఫిబ్రవరి 9 మంగళవారం. మంగళ : చతుర్థశి : ఉ. 11.03, పుష్యమి : ప. 3.38, వర్జ్యం : తె. 5.51 మొదలు

1971వ సం. ఫిబ్రవరి 10 బుధవారం బుధ : పూర్వాషాఢ : ప. 1.11, ఆశ్లేష : సా. 6.17, వర్జ్యం : ఉ. 7.37 నుండి.

ఆంధ్రపత్రిక

ఒరులేయని యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకును దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మమతములకెల్లన్
(మహాభారతము)

శ్రీ సాధారణనామ సం. మాఘ శుద్ధ చతుర్దశి
మంగళవారం

సప్లైటు

సప్లైటు ఉద్యమం దేశంలో ఆవ్వడు పశ్చిమ బెంగాల్‌లో కొన్ని పట్టణాలకు మాత్రమే పరిమితం అయినప్పటికి కన్నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ మొదలైన కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వం అనుసరించిన విధివిధానాల, విధానంవల్ల అది ఉద్యమం పుల్లా రాయింది. కడాలాక్షిడా అ పొందడపానకి లైట్లు మేమూ ఉన్నామని తెలియజెప్తినా, అది పెద్ద విశేషంగా చెప్పుకోవలసిన స్థితి లేదు. ఇందుకు ఆ రాష్ట్రాలను అభినందించవలసి ఉంది.

అయితే ఒక్క పశ్చిమ బెంగాల్‌లో నే ఈ సప్లైజం పట్టి స్థితిని అందుకోటు న్నది పైగా అద్భుత పరచే రాజకీయ పరిణామాలు గూడా ఘర్షణలు జరుగుతున్నాయి. తరచు తీవ్ర పరిణామాలు ఏదో ఒక పారితో షికాటం వాగింది. కన్నిస్తూ ఉంటాయి. ఏమంటే సప్లైటు పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైనా గాని, అత్యాచారాలు గాని, ఏ లైన్ ప్రాంతాలలో జరగడం లేదు పట్టణ ప్రాంతాలలో సాగుతున్నాయి. కాబట్టి ఈ సప్లైజం వెనుక గ్రామీణ సమస్యలు, భూ పంపిణీలు అంటూ ఉన్నాయని చేస్తూ వచ్చిన వాదం నిస్సారమై పోతోంది. అవే కారణాలైతే ఆ సప్లైజం పట్టణాలకు ఎందుకు ప్రాకింది? ఇందుకు సరుద్యోగం ప్రధాన కారణం కాదని విషయాన్ని ప్రధాన మంత్రి గూడా అంగీకరిస్తున్నారు. అల్పమని ఇందుకు కారణం ఏమై ఉంటుంది?

కమ్యూనిస్టు సిద్ధాంతాల ప్రకారం చూస్తే, ప్రజలను భీతావహం చేయడం, శాంతి భద్రతలను కాపాడవలసిన పోలీసు బలాలలో హృదయ దార్ఢ్యం తగ్గేట్టు చేయడం మొదలైన ఎత్తుగడలను ఆకమ్యూనిస్టులకు చెందిన అకిమ పిభాగం చేయవలసిన పరులుగా ఆ సిద్ధాంత సిద్ధాంతులు స్పష్టంగా వ్రాసి ఉన్నారు. కాబట్టి కన్నిలిజంనుపని లేక ఇతరరంగాలకు ముగ్గు నిస్తూ నేమి అవగాహన చేసుకోడానికి పెద్దగా తలలు పగులగొట్టుకోవలసిన అవసరం లేదు ఏ దేశంలో సమస్యలు ఎటువంటివైనా, వారికి వాటితో పెద్దగా నిమిత్తం ఉండదు వారికి ఉపాయాలే ప్రధానం విషయంగాని, తిక్కిలను కావు.

అదువల్ల సప్లైజం పెనుకి ఇతర కమ్యూనిజాల పెనుకి ఏదో అవగాహన చేసుకోవలసిన విషయం ఉన్నదని పరులు అన్నా, అందులో అర్థం లేదు. పైగా ఆ సమస్యను గురించి చేయవలసిన పని చేయడానికి శ్రద్ధ చేయడం కోసం ఇట్లా అంటున్నారా అన్న అనుమానం కలగడానికి అస్కారం ఏర్పడుతుంది.

దేశంలో దారిద్ర్యం మొదలైన సమస్యలు ఉన్నందు వల్ల దౌర్జన్యాలు ప్రబలం అవుతున్నాయన్న వాదాన్ని గూడా కొందరు లేవదీస్తున్నారు. కాని దౌర్జన్యం రాజకీయమైన ఎత్తులో సాగుతున్నప్పుడు ఇటువంటివి సమిత్తి కారణాలే కావచ్చు గాని, అధిష్ఠాన కారణాలు కావు ఈ రకం రాజకీయ దౌర్జన్యవాదుల అధిష్ఠాన కారణం ఏమో వేరే చెప్పనవసరం లేదు అది దేశంలో అధికారాన్ని కైవశం చేసుకోవడం కాబట్టే ఈ దౌర్జన్యాలకు ఇతర కారణాలు ఏమో ఉన్నాయని గాని లేక అద్భుట ఏదో అవగాహన చేసుకోవలసింది మీన మేషాలు లెక్కపెడుతూ కూర్చుంటే. దౌర్జన్యవాదులు ఆ అలోచనను బలహీనత క్రింద పరికిట్టి మరి రెచ్చిపోవడం జరగుతుంది. సప్లైజం బెంగాల్‌లో ఎదుర్కొన్నట్టు మాస్తే మనస్సుకు తిట్టే సమయం ఇదే.

ఏ దేశంలో ఏ కాలంలో నైనా సరే ప్రభుత్వం ప్రజల ప్రాణ మాన ధన సంరక్షణ చేయడం అన్నది ప్రధానమైన కర్తవ్యం. ప్రాణ మాన ధనాలకు ఆపత్తు వాటిల్లుతున్నప్పుడు ముందు వాని సంరక్షణకు చర్యలు తీసుకొని తరువాత తక్కిన సంగతులు ఆలోచించవలసి ఉంటుంది. అందువల్ల నే ఈ రకమైన దౌర్జన్యాల విషయంలో ప్రభుత్వం ముందు ప్రధాన మంత్రి అన్నట్టు వ్యవహరించవలసిఉంది ధర్మమైన పద్ధతులను అనుసరించి రాష్ట్రాలలో ఆ దౌర్జన్యాలు సమసిపోయి శాంతి మనం చూసే ఉన్నాము,

ఃఃం

రూర్కెలాలో కాల్పులు

ఒకరికి గాయాలు

రూర్కెలా, ఫిబ్రవరి 8 : రూర్కెలా ఉక్కు కర్మాగారం వారి పుష్పు ప్రదర్శనకు సమీపంలో ఉద్రిక్తులయిన గుంపును చెదరగొట్టడానికి నిన్న సాయంత్రం పోలీసులు లాఠీచార్జి, బాష్పవాయు ప్రయోగం చేసినా ప్రయోజనం లేకపోయినందుకు కాల్పులు జరిపారు. ఒకరికి గాయాలయినాయి.

గాయపడినవారి పరిస్థితి తీవ్రంగా లేదని పోలీసులు పేర్కొన్నారు.

ప్రదర్శనకు సమీపంలో ఉంచిన ఏడు వాహనాలకు గుంపు నిప్పు పుట్టించారు.

స్టాయిసండ్ పెంపుడుల చేయాలని, శిక్షణ పూర్తి అయిన తరువాత సర్వీసులోకి తీసుకోవాలని కోరుతూ గత నెలా శిక్షణ పొందుతున్న రెండువందలమంది కోరుతున్నారు. ప్లాంటు జనరల్ మేనేజరు శ్రీ ఆర్. పి. సిన్హాను ఘెరావో చేశారు. వారు రాళ్లు రువ్వారని తత్ఫలితంగా శ్రీ సిన్హాకు గాయమైందని తెలియవస్తున్నది. బహుశ వానికి నిప్పు పెట్టినట్టు తెలుస్తున్నది.

పరిస్థితి ఉద్రిక్తంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

144 సెక్షను విధించారు. పంచారక పోలీసులు ఆ ప్రాంతంలో గస్తీ ఉన్నారు.

కొచ్చిన్, ఫిబ్రవరి 8 : కేరళలో సంస్థా కాంగ్రెస్ 5 సీట్లలో తన అభ్యర్థులచేత పోటీ చేయిస్తున్నది. మొత్తం 19 సీట్లలోను 11 సీట్లలో ఆమోదకరమైన ఇండిపెండెంట్లను, ప్రజాస్వామ్య పక్షాల అభ్యర్థులను బలపరుస్తుందని దాని కార్యదర్శి శ్రీ కె. శంకరనారాయణన్ విలేకరులకు చెప్పారు. తిరువేంద్రంలో శ్రీ కృష్ణకుమారన్ నాయర్ అభ్యర్థవవస్తే బలపరుస్తారు.

కె. బి. ఎన్. కళాశాల విద్యార్థుల చే మంత్రిపై 'ఘెరావో'

అధ్యాపకుల జీతాల కోసం

విజయవాడ, ఫిబ్రవరి 8 : నేటి ఉదయం భావనారాయణ కళాశాల ముందు విద్యార్థులు రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజును ఘెరావో చేస్తూ అధ్యాపకుల జీతాలు వెంటనే చెల్లించాలని కోరారు. మంత్రి సానుభూతి వ్యక్తంచేస్తూ మంత్రి మండలి సమావేశంలో ఈ విషయం ప్రస్తావించగలనని హామీ ఇచ్చారు.

ఇటీవల కదాశాల అధ్యాపకులు కేంద్ర మంత్రి డాక్టరు కె. ఎల్. రావును కలుసుకొని తమ పరిస్థితిని వివరించారు. తమశక్తి మేరకు సహాయం చేయగలమని డాక్టరు రావు వారికి వాగ్దానం చేశారు.

గుడివాడ, నూజివీడు, అవనిపట్ల, రామచంద్రపురం, ఏలూరు, కళాశాలల అధ్యాపక సంఘాలు సమ్మె పట్ల సానుభూతి వ్యక్తం చేశాయి.

గత నాలుగు నెలలుగా జీతాలు అందని పరిస్థితంగా కె. బి. యన్. కాలేజీ టీచర్లు 6 వ తేదీనుంచి నిరవధికంగా సమ్మె సాగిస్తున్నారు.

రాష్ట్రపతి ప్రభుత్వానికి రాష్ట్రపతి చన

కె. బి. ఎన్. కళాశాల అధ్యాపకులు తమ దుస్థితి గురించి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి ఒక లేఖ వ్రాశారు. దానిపై ఈ సమస్యను పరిశీలించవలసిందిగా సూచిస్తూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖ వ్రాసినట్లు రాష్ట్రపతి కార్యాలయం నుంచి అధ్యాపకులకు సమాచారం అందింది.

ఃఃం

తాత్కాలిక ఎన్నికల కార్యాలయం ఉద్ఘాటన

పూనాలో త్రాగిన కానిస్టేబుల్ చర్య

పూనా, ఫిబ్రవరి 8 : పోలీసు చౌకీకి కొద్ది దూరంలో గల సంయుక్త సోషలిస్టుపార్టీ వారి తాత్కాలిక ఎన్నికల కార్యాలయాన్ని త్రాగివున్న ఒక పోలీసు కానిస్టేబుల్ తగులబెట్టాడు.

అతడు ఆ విధంగా ఎందుకు చేసిందీ తెలియరాలేదు. అయితే ఆ కానిస్టేబుల్ తప్పతాగి ఉన్నాడని పోలీసువారు పేర్కొన్నారు.

అక్కడకు వెళ్లిన పోలీసు డిప్యూటీ కమిషనర్‌ను డ్యూటీలో ఉన్న కానిస్టేబుల్ దుర్భాషలాడినట్లు తెలుస్తున్నది.

పోలీసు వ్యానును పిలిపించి నలుగురు పోలీసులు అతి ప్రయత్నమ్మీద అతనిని వ్యానులోకి ఎక్కించవలసి వచ్చిందని పోలీసులు పేర్కొన్నారు.

ఢిల్లీలో కేరళ

కాంగ్రెస్ నాయకులు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: కేరళ కాంగ్రెస్ అధ్యక్షులు కె. ఎం. జార్జి కార్యదర్శి ఆర్. బాలకృష్ణపిళ్లై నిన్నను పదవి ప్రమాణ ఇండిరాగాంధీ కొత్త కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్‌ను కలుసుకున్నారు.

అధ్యాపకుల ప్రవర్తనపై కళాశాలల భవిష్యత్తు

శాతవాహన కళాశాల శంకుస్థాపన సందర్భంలో డాకరి భగవంతం ఉద్ఘాటన

విజయవాడ, ఫిబ్రవరి 8 : కళాశాలల అధ్యాపకుల అదర్శప్రవర్తనపై కళాశాలల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని, తాము చేయలేనిది, ఆచరించలేనిది విద్యార్థులను ఆచరించమని చెప్పే అర్హత అధ్యాపకులకు ఎలా ఉంటుందని డాక్టర్ ఎన్. భగవంతం నేడు ప్రశ్నించారు.

చెప్పినట్లు ఆచరించడం చాలా కష్టమని అలా ఆచరించలేనివారు ఉపాధ్యాయ వృత్తిలోకి రాకుండా ఉండడం మంచిదని ఆయన అన్నారు.

అయితే ప్రస్తుత పరిస్థితి అలా లేదని చాలామంది ఉపాధ్యాయ వృత్తిలోకి రావాలనికాక ఇతర విధులేక వస్తున్నారని అన్నారు.

ఇక్కడకు సుమారు ఆరుమైళ్ల దూరంలో నైనవరం సమీపంలో శాతవాహన కళాశాల భవనాలకు శంకుస్థాపన ఉత్సవం సందర్భముగా నిర్వాటయిన సభలో ప్రసంగిస్తూ కళాశాల భవిష్యత్తుకు దబ్బు సమస్యకంటే అధ్యాపకుల ప్రవర్తన ముఖ్యమైనదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు.

శ్రద్ధతో ప్రయత్నిస్తే తప్పక పరిష్కరించగలమని ఆయన చెప్పారు.

కష్టాలకు నిలబడగలిగి త్యాగశీలత గలిగి ఉంటే అధ్యాపకుల సత్ప్రవర్తన ద్వారా విద్యార్థులు ఆదర్శప్రాయులవుతారని, అందరి సోదరులో దైవనిలయంలో శాతవాహన కళాశాలకు ఉజ్వల భవిష్యత్తు ఉండగలదని డా. భగవంతం పేర్కొన్నారు.

సంస్థల ప్రారంభించడం మొదట చాలా చిక్కులతో కూడి ఉంటుందని వ్యక్తుల కృషివల్ల అవి పెరిగి పెద్దవవుతాయని సభకు అధ్యక్షత వహించిన అటవీశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు చెప్పారు. రాజకీయవేత్తలు ఎంత కాలం పదవులలో ఉంటారో తెలియని కాలమని, దేశాభివృద్ధికి తోడ్పడే యువతరాన్ని రూపొందించే ఈ కృషి అభినందించదగినదని మంత్రి అన్నారు.

శాతవాహనుడు చక్కగా పరిపాలించిన మహనీయుడని అందువల్ల శాతవాహన కళాశాలకు ఆయన పేరు పెట్టి ఆయన పేరు ఇట్టవలసిన బాధ్యత మనపై గలదని అన్నారు.

లోగడ విద్యా విధానాన్ని ప్రస్తావిస్తూ వారు ఏమి అపేక్షించకుండా విద్యా దానం చేశారని ఆయన అన్నారు. అధ్యాపకులు ఉపాధ్యాయులు అని పిలువడంకంటే గురువు అని చెప్పడం సముచితంగా ఉంటుందన్నాఆభిప్రాయాన్ని ఆయన వ్యక్తపరిచారు. విద్యాభివృద్ధికి సంస్థనెలకొల్పి చేస్తున్న కృషిని ఆయన అభినందించారు.

ప్రారంభంలో మంత్రి శ్రీ సూర్యనారాయణరాజు సభాధ్యక్షత వహించారు.

డాక్టర్ ఎన్. భగవంతం శంకుస్థాపన ఉత్సవం జరిపారు. ఈ సందర్భంగా వెలువరించిన సావెనిరును ఆవిష్కరించారు.

శ్రీ కోనేరు లక్ష్మయ్య స్వాగతం చెప్పారు. శ్రీ జి. ఎస్. రామశాస్త్రి అతిథులను పరిచయం చేశారు.

శ్రీ వై. చిరంజీవిరావు వందనసమర్పణ చేశారు.

నైనవరం పరిసరాలలో కొండదరిని ఉన్నతమైన ప్రదేశంలో ఈ శాతవాహన కళాశాల ఏర్పాటవుతున్నది. కళాశాల సంఘం వారు 50 ఎకరాల స్థలం సేకరించారు. మరొక 50 ఎకరాలు ఆటవీశాఖనుంచి తీసుకునే ప్రయత్నం సాగుతున్నది.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఇక్కడ ఇంటర్మీడియెట్ డిగ్రీ తరగతులతో ఆర్ట్సు, సైన్సులతో కళాశాల పని చేయడం ప్రారంభిస్తుంది.

ఈ కళాశాల రెసిడెన్షియల్ కళాశాలగా ఏర్పాటు చేస్తున్నారు.

మూడు వైపుల కొండలు ఎత్తైన ప్రదేశంలో నెలకొల్పుతున్న ఈ శాతవాహన రెసిడెన్షియల్ కళాశాలను ఆదర్శప్రాయమైన కళాశాలగా తీర్చిదిద్దాలన్నది పాలకవర్గంవారి సంకల్పం.

ఃఃం

మహారాష్ట్ర పి డబ్ల్యు. పి. పార్టీ స్థాపకుల మార్పులు

పూనా, ఫిబ్రవరి 8 : మహారాష్ట్రలోని బరమతి లోక్‌సభ నియోజక వర్గంలో పెజెంట్సు వర్కర్సు పార్టీ స్థాపకులు శ్రీ ఆర్. కె. ఖాదిల్కర్ కేంద్ర మంత్రి కొత్త కాంగ్రెస్ అభ్యర్థిగాను పెజెంట్సు వర్కర్సు పార్టీ ప్రతినిధిగా శాసన సభ్యుడు, పూనా మాజీ మేయరు శ్రీ బి. డి. ఇల్లీదర్ పోటీ చేస్తున్నారు. ఈ సీటునుంచి ఇంతకు పూర్వం శ్రీ తులసీదాస్ జాదవు పి. డబ్ల్యు. పి. అభ్యర్థిగా ఎన్నికైనారు. ఆయన కూడా పి. డబ్ల్యు. పి. పార్టీ స్థాపకులలో ఒకరు. ఆయన కూడా కొత్త కాంగ్రెస్‌లో చేరారు. కాని కిందటి నారోమే కొత్త కాంగ్రెస్‌ను వదలి తిరిగి పి. డబ్ల్యు. పి. లో చేరారు.

ఃఃం

బెంగుళూరు, ఫిబ్రవరి 8 : మైసూరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ కడిదిల్ మంజప్ప ఇంతవరకు ఉభయ కాంగ్రెస్ పార్టీలకు దూరంగా వున్నవారు. నేడు కొత్త కాంగ్రెస్‌లో చేరకుండానే దానిని బలపరుస్తున్నట్టు ప్రకటించారు. పిమోగా సీటుకు పోటీ చేయమని కొత్త కాంగ్రెస్ ఎంతగా కత్తిడి చేసినా శ్రీ మంజప్ప అంగీకరించలేదు.

శ్రీ చరణ్ సింగ్

ఒక్క లోక్‌సభ సీటుకు మాత్రమే పోటీ

అక్నోల్, ఫిబ్రవరి 8 : భారతీయ క్రాంతి దల్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ ఒక్క లోక్‌సభ సీటుకు ముజఫర్‌నగర్‌లో మాత్రమే పోటీ చేస్తున్నారు. అక్కడ సంస్థా కాంగ్రెస్ గాని, కొత్త కాంగ్రెస్‌గాని ఆయనకు పోటీ పెట్టడం లేదు. మరిరెండు లోక్‌సభ సీట్లకు ఆయన వేసిన నామినేషనులను నేడు ఉపసంహరించుకున్నారు.

ముజఫర్‌నగర్‌లో శ్రీ చరణ్‌సింగ్‌తో మతవాది కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ విజయపాల్ సింగ్, మరి ఆరుగురు పోటీ చేస్తున్నారు.

ఃఃం

పంజాబ్ లో పోటీలు

ఇంఫాల్, ఫిబ్రవరి 8 : కేంద్ర పాలిత ప్రాంతమైన మణిపూర్‌నుంచి లోక్‌సభకుగల రెండు లోక్‌సభ సీట్లకు మొత్తం 11 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. నామినేషనుల గడువు నిన్నటితో పూర్తి అయింది.

ఇన్నర్ మణిపూర్ సీటులో నలుగురు మధ్య, అవుటర్ మణిపూర్ సీటులో నలుగురి మధ్య పోటీ జరుగుతున్నది. ఇక్కడ సంస్థా కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్ అభ్యర్థులు పోటీలు పడుతున్నారు. అవుటర్‌మణిపూర్ సీటులో నలుగురు పోటీ చేస్తున్నారు. ఇక్కడ కొత్త కాంగ్రెస్ అభ్యర్థి వున్నారు. ఈ రెండుసీట్ల లోను రద్దయిన లోక్‌సభ సభ్యులు ఇద్దరూ పోటీ చేస్తున్నారు.

ఃఃం

ప్రొఫెసర్ స్పెల్ కు ముక్కోణపు పోటీ

పిల్లాంగ్, ఫిబ్రవరి 8 : లోక్‌సభ మాజీ—ఉపసభాపతి ప్రొఫెసర్ జి. జి. స్పెల్ మేఘాలయ అఖిలపక్ష ప్రతినిధిగా పోటీ చేస్తున్న కొండజిల్లాల రిజర్వు సీటులో ముక్కోణపు పోటీని ఎదుర్కొంటున్నారు. వీరుల్ను డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి క్రిపికర్లు ఉపసంహరించుకోవడంతో, శ్రీ స్పెల్‌తో పోటీకి ఇద్దరు అభ్యర్థులు మిగిలారు.

కిందటి ఎన్నికల్లో శ్రీ స్పెల్ ఇదే నియోజకవర్గంనుంచి ముఖాముఖి పోటీలో నెగ్గారు.

ఃఃం

హిమాచల్ ప్రదేశ్ లో పోటీల తీరు

సిమ్లా, ఫిబ్రవరి 8 : హిమాచల్ ప్రదేశ్‌లో లోక్‌సభకు గల నాలుగు సీట్లకు మొత్తం 20 మంది అభ్యర్థులు పోటీచేస్తున్నారు. అదిలో నామినేషన్లు వేసిన వారిలో 1 మంది ఉపసంహరించుకున్నారు.

మిగిలిన 20 మందిలోను కొత్త కాంగ్రెస్ అభ్యర్థులు నలుగురు, సంస్థా కాంగ్రెస్ వారు నలుగురు, జనసంఘ ఇద్దరు, స్వతంత్ర పార్టీ ఇద్దరు, రిపబ్లికన్ స్వతంత్ర, కమ్యూనిస్టు పార్టీలవారు ఒక్కొక్కరు, ఆరుగురు ఇండిపెండెంట్లు వున్నారు.

దినఫలం

నూతన వ్యవహారాలకు: ఫిబ్రవరి 9 మంగళవారం— తిథి మంచిది కాదు. సాయంత్రం గం. 3.38 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిది కాదు. 10 బుధవారం— మధ్యాహ్నం గం. 1.11 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. నక్షత్రం మంచిది కాదు.

ప్రయాణాలకు: ఫిబ్రవరి 9 మంగళవారం తిథి మంచిది కాదు. సాయంత్రం గం. 3.38 వరకు నక్షత్రం మంచిది. (వర్జమానయోగం మంచిది) తరువాత మంచిది కాదు. (ఆనందయోగం మంచిది) 10 బుధవారం— మధ్యాహ్నం గం. 1.11 వరకు తిథి మంచిది కాదు. తరువాత మంచిది. సాయంత్రం గం. 6.17 వరకు నక్షత్రం మంచిది కాదు. (రాక్షసయోగం మంచిది కాదు) తరువాత సామాన్యం (చరయోగం మంచిది కాదు.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం: ఫిబ్రవరి 9— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఇప్పుడు మీరు జరిపే వ్యవహారాల వల్ల మన్నుంటుంది. కూడా ఉపయోగం ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. కాని యితరుల నిమిత్తం మీరు శ్రమకు గురి కాగలరు. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. విలాసయాత్రలు చేస్తారు. విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కాగలరు.

9.2.71 మంగళవారం

శ. సం. 1892 మాఘ బహుళ 20

మేషం

మీ ఆలోచనలు యితరులకు ప్రయోజనకరంగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. భరణి నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. సామరస్యంతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. కృత్తిక నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగాఉంటుంది.

మిథునం

వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. శుభ కార్యాల విషయంలో అభివృద్ధిని సాధించగలరు. మాతన విషయాలను తెల్సుకొంటారు. పునర్వసూ నక్షత్రజాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కర్కాటకం

వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాప్తులు బాగా ఉంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. పుష్యమీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. ప్రయాణాల్లో ప్రయోజనకరంగా గుర్తు కాగలరు. అధిక వ్యయం జరుగుతుంది. పుష్యమీ నక్షత్రజాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. హస్త నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల

వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణ ఎదురవుతుంది. అధికారుల వలన అదనపు వత్తిడి ఏర్పడవచ్చు. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు. చిత్తా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగాఉంటుంది.

వృశ్చికం

ఈ దినం మీ కార్యక్రమాలు సానుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతానానికి శుభ్య సంతానం లభిస్తాయి. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

ధనుస్సు

వృత్తిలో యితరులపై విశేషంగా నమ్మడం తగదు. ఆరోగ్యం బాగా ఉండదు. సామరస్యంతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సజావుగా సాగుతాయి. ఆర్థిక వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. సోదర కలహాలు సర్దుకుంటాయి. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కుంభం

రావలసిన డబ్బు సమయానికి అందక పోవడం వలన యిబ్బంది కలుగుతుంది. సాటి వారితో మాట పట్టింపులు తగవు. పుణ్య కార్యాలు చేస్తారు. శతభిషా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

ఈ దినం మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సంతానానికి శుభ్య సంతానం లభిస్తాయి. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగా ఉండదు.

— మ. హ. సా.

లేఖలు

శిక్షణ కళాశాలల గ్రాంటులు

ఆర్యా !

జనవరి 30వ తేదీ తమ పత్రికలో, కళాశాల మేనేజ్‌మెంట్ల అసోసియేషన్, 29వ తేదీ విజయవాడలో సమావేశమయి పరిగణించిన విషయములు ప్రకటించినందులకు మా కృతజ్ఞత, మరికొన్ని విషయములు ప్రభుత్వ దృష్టికి, ప్రజల దృష్టికి తెమ్మటకు యీ లేఖలో పొందుపరుచుచున్నాము.

ప్రభుత్వమువారు కళాశాల మేనేజ్‌మెంట్లకు మంజూరు చేయవలసిన గ్రాంటు సకాలములో మంజూరు చేయనందువల్ల అధ్యాపకులకు సకాలములో జీతములు చెల్లించక పోవటం, అధ్యాపకులు, వారి ప్రభుత్వమునకు లోనయి విద్యార్థులు సమ్మెలు జరుపుట చాల విషాదకరమయిన విషయం.

1968 సంవత్సరంలో ప్రభుత్వమువారు, మేనేజ్‌మెంటు మూడు సంవత్సరములు మాత్రం గ్రాంటు లేకుండా నడవవలెనని తదుపరి గ్రాంటు అంద జేయబడు సమయపరుతుపై పన్నెండు కళాశాలలు ప్రారంభించుటకు అనుమతించటం జరిగింది. ఈ కళాశాలలు వెంకటగిరి (శ్రీ వెంకటేశ్వరవిశ్వ విద్యాలయము) రాజమండ్రి, జగ్గయ్యపేట, నందిగామ, గుంటూరు, అమరావతి, చీరాల లూరిపేట, పెదనందిపాడ (ఆంధ్ర విశ్వ విద్యాలయము) వికారాబాద్, పరంగల్, కోదాడ, జోగిపేట (ఉస్మానియా విశ్వవిద్యాలయము) లలో యీ విధముగా ప్రారంభభలింపబడి, ఏ విధమగు ప్రభుత్వ సహాయము లేకున్నను, అనేక ఆర్థిక యిబ్బందులకు లోనయి ప్రజల నిరాశములతో 1968 నుండి నడుపబడుచున్నవి. యివి గాక 9167 సంవత్సరంలో ప్రారంభింపబడిన మార్కాపురం కళాశాలకు కూడ యింత వరకు గ్రాంటు మంజూరు చేయలేదు, యీ కళాశాలలకు ఏప్రిల్ 1971 నుండి ప్రభుత్వము గ్రాంటు మంజూరు చేయవలసి యున్నది.

ఈ పరిస్థితులలో ప్రభుత్వము తాము అన్ని కళాశాలల నిర్వహణ బాధ్యత తీసుకొనవలెనని నిర్ణయించినను సంతోషమే! కాని ఆ విధముగా చేయుటకు ముందు ఒక విస్పష్టక కమిటీనేసి, ఒక ప్రభుత్వ కళాశాలపై ప్రభుత్వము వారికి సంవత్సరమునకగు ఖర్చు ఎంత, అదే సంఖ్యగల మేనేజ్‌మెంట్ కళాశాలకు ప్రభుత్వమువారు గ్రాంటు రూపముగా ఆగు ఖర్చు ఎంత, ప్రభుత్వ కళాశాలలోను, మేనేజ్‌మెంటు కళాశాలలోను పరీక్షా ఫలితములు, తదితర పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయి. మొదలగు విషయము లన్నీ వివేచిక తయారు చేయించవలసినదిగా కూడ కోరుచున్నాము.

1971 సంవత్సరం బడ్జెట్‌లో యీ 13 కళాశాలలకు ఏప్రిల్ నుంచి అగు వ్యయం కుబరచుకున్న యీ 13 కళాశాలలో కూడ ఏప్రిల్ నుంచి అధ్యాపకులకు జీతములు లేని స్థితి ఏర్పడగలదు. యీ పరిస్థితులకు కలుగు దోష పరిణామములకు ప్రభుత్వమే బాధ్యత వహించవలసి యున్నది. కావ వెంటనే ప్రభుత్వము వారు యీ 13 కళాశాలకు 1971 ఏప్రిల్ నుండి వారు చెల్లించవలసియున్న గ్రాంటు మంజూరు చేసి కళాశాలల పక్షమున నిర్ణయానికు తోడ్పడవలసినదిగా ప్రార్థన.

(వెంకటగిరినుంచి) (జి. వి. నరసింహారావు)
నిర్వాహకులు కళాశాల.

ప్రాచ్య భాషా పండితుల సమస్యలు

ఆర్యా !

పండితుల ఉద్యోగవిరమణములందు అనారోగ్యముండి పెటిపరకూ వారికెదురవుతున్న సమస్యలు అపరిష్కృతములుగానే మిగిలి పోయిన పనులలో నెంతమాత్రము అతిశయోక్తి లేదు. 19-3-1969లో రిట్రైజ్ చేసిన పేషములలో కూడ ప్రభుత్వము వారు పక్షపాత ధోరణితో సరించినారు. ప్రభుత్వ శిక్షణ పొందిన పట్టభద్రులకు రు.150 లు బేసిక్ నిర్ణయించినారు. శిక్షణ పొందని పండితులకు రు. 130 లు బేసిక్ నిర్ణయించారు. 1964 లో పండిట్స్‌కు రిట్రైజ్ చేసిన వేతనములలో శిక్షణ పొందని పట్టభద్రులకు, శిక్షణ పొందని పండితులకును రు. 100 బేసిక్ నిర్ణయించి సమాన పరుచుట జరిగినది. పరిణామ కోర్సు పూర్తిగావించి డిగ్రీ తరగతులు వారికి రు. 94 లు బేసిక్ నిర్ణయించారు. కోర్సు పూర్తి గావించని పండితులకు రు. 80 లు బేసిక్ నిర్ణయించారు. ఈ అన్యాయపూర్వక వ్యత్యాసములు తెలుసుకుంటున్నదో పండితులకంతుబట్టు లేదు. కావున ప్రభుత్వము వారు ఈ వ్యత్యాసములను గమనించి ఆంధ్రభాషా పట్టభద్రులతో సమానస్థాయిని, సమాన వేతనత్రయీ ప్రాచ్యభాషా కోవిదులకు కల్గించవలెను.

పండితులు శిక్షణ ప

డిపాజిట్లు పెరగనిదే పరపతి పెంపు తగదు

వాణిజ్య బ్యాంకులకు రిజర్వు బ్యాంకు గవర్నర్ జగన్నాథన్ హెచ్చరిక

విజయవాడ, ఫిబ్రవరి 8 : డిపాజిట్ల పరిస్థితిని మెరుగుపరచే కృషి చేయకుండా కార్యకలాపాల విస్తరణ కొనసాగరాదని రిజర్వు బ్యాంకు గవర్నర్ శ్రీ ఎస్.జగన్నాథన్ మొన్న బ్యాంకులకు హెచ్చరిక చేశారు.

1970లో అప్పులుఇచ్చిన మొత్తం, డిపాజిట్లకంటే సుమారు 100 శాతంహెచ్చుగా ఉన్నదని కూడా శ్రీ జగన్నాథన్ విజయవాడ బ్యాంకర్ల క్లబ్ సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఇచ్చిన అప్పులను తిరిగి రాబట్టుకొనడంలో ఇబ్బందులను గూర్చి బ్యాంకులు లేవదీసిన సమస్యలను ప్రస్తావించి, అలాంటి అప్పులకు హామీ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం వాటి వసూలుకు తోడ్పడాలని శ్రీ జగన్నాథన్ అన్నారు.

రోడ్లు, మంచినీరు, మురుగు పారుదల వంటి కీలక సదుపాయాల అభివృద్ధికై స్థానిక సంస్థలకు, ప్రత్యేకించి ఆధునిక పట్టణాలలో వెనుకబడి ఉన్న విజయవాడకు పరపతి సదుపాయాలు కల్పించాలన్న సూచనను గూడా రిజర్వు బ్యాంకు గవర్నర్ ప్రస్తావించారు. ఇది పురపాలక సంఘం, స్థానిక బ్యాంకులు దర్శించి, సంతృప్తికరమైన ఫలితాలకురావలసిన విషయమని చెప్పారు.

విజయవాడ స్టేట్ బ్యాంకు విజిలెంటు శ్రీ వి. వి. రావు సభకు అధ్యక్షత వహిస్తూ, విజయవాడ పరపతి అవసరాలు తీర్చడానికి రిజర్వు బ్యాంకునుంచి ఇతోధికంగా సదుపాయం అభించవలయ్యాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ లఘు పరిశ్రమల అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. అప్పారావు లఘు పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, సీబీఆర్ కాని కాలంలో పరపతి సదుపాయాల విషయంలోనూ అప్పుల వసూలు విషయం లోనూ బ్యాంకులు కొంత వసతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

ఆకాశవాణి

బుధవారం, ఫిబ్రవరి 10

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 7.15 చిత్రసీమ 8.30 శాంతా సుబ్బారావు

మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.05 చిత్రసీమ 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళాసమాజం 1.40 చిత్రసీమ

సా. 5.30 విజయవాడవలె 5.55 ప్రాంతీయ విశేషాలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.30 గ్రామసీమలు 7.15 వనంగం 7.30 చిత్రసీమ 7.45 నాటిక 8.15 జానపద గేయాలు 8.30 శాంతా సుబ్బారావు 9.15 చిత్రసీమ 10.00 బేగం అఖ్తర్ 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

కడప 333.3 మీ
విశాఖపట్నం 322.6 మీ
సా. 5.55 నుండి రా. 10.35 వరకు

(217.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత్ 6.45 బాపూరావుజోషి 7.45 చిత్రసీమ 8.15 హిందూస్థానీ సంగీతం 8.30 లలితసంగీతం 8.45 చిత్రపట్సే

మ. 2.00 చిత్రపట్సే 2.20 నిలయ విద్వాంసుడు 2.50 నిలయ విద్వాంసుడు

సా. 5.30 జదంబ కార్యక్రమము 6.00 కర్నాటక సంగీతం 6.45 చిత్రసీమ 7.15 చర్చ 7.30 చిత్రపట్సే 9.00 చిత్రపట్సే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాద్ వలె

మ. 11.45 ఉన్నత పాఠశాలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళ సమాజం 1.40 పసిడి పంటలు 2.01 ఉస్తాద్ ఫియాజుఖాన్

సా. 5.30 పి. జయలక్ష్మి జి. రావు 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 లలితసంగీతం 6.45 వెలుగు బాట 7.15 పంటసీమలు 7.45 ఉభయ తారకం— నాటిక 8.15 యువభారతి 9.45 లలితసంగీతం 10.00 పి. జయలక్ష్మి జి. రావు 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత మృతం 7.30 టి. ఎమ్ త్యాగరాజన్ 8.45 చిత్రగానం 9.15 గీతమంజరి 9.30 వనజా రామన్ 10.00 జె. రామయ్య- వయోలిన్ 10.30 మధుర గీతం

మ. 11.55 మానిం పెయిదిగల్ 12.00 రుక్మిణీ కల్యాణం 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి

సా. 5.30 కార్మికుల కార్యక్రమము 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.45 వాద్యసంగీతం 8.55 ఈ మానవుపాట 10.50 లలితసంగీతం 11.00 జనగణమన.



7వ తేదీన గుంటూరు వైద్యకళాశాలలో "వైద్య, ఆరోగ్య, వైజ్ఞానిక" ప్రదర్శనకు ప్రారంభోత్సవము చేస్తున్న రాష్ట్ర హోంశాఖామాత్యులు శ్రీ జలగం వెంగళరావు.

పశ్చిమబెంగాల్‌లో ఎన్నికలు రద్దు కావు

ప్రధాని ఆశాభావం

కలకత్తా, ఫిబ్రవరి 8 : పశ్చిమబెంగాల్ భవితవ్యం దాని సరిక ఈ ఎన్నికలపై ఆధారపడి ఉన్నది కాబట్టి, రాష్ట్రప్రజలు ఎన్నికలలో పాల్గొనగలరన్న ఆశాభావాన్ని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దృష్ట్యా ఎన్నికలను రద్దు చేసే అవకాశం ఉన్నదా ? అని ఆమెను కలకత్తా ప్రెస్ క్లబ్ సమావేశంలో ప్రశ్నించారు. శ్రీమతి గాంధి ప్రత్యుత్తరమిస్తూ అలాంటి అవసరం రాదని తాము ఆశిస్తున్నామనీ, రాష్ట్ర భవిష్యత్తు ఈ ఎన్నికలపై వాలావరకు ఆధారపడి ఉన్నందువల్ల ప్రజలు ధైర్యం చేసి పోటు చేస్తారని తాము ఆశిస్తున్నామనీ అన్నారు.

కేంద్రం పశ్చిమబెంగాల్ విషయం నిర్లిప్తత చూపడం వల్లనే ఈ పరిస్థితి నిర్మాణమైందని ఒక విలేకరి చేసిన సూచనతో శ్రీమతి గాంధి ఏకీభవించలేదు. కేంద్రం ఒక రాష్ట్రంపట్ల హెచ్చు నిర్లిప్తత, మరొక రాష్ట్రం పట్ల తక్కువ నిర్లిప్తత ఎలా చూపగలుగుతుంది ? అని ఆమె అడిగారు.

శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడినప్పుడే పశ్చిమబెంగాలులో ఎన్నికలు జరుపబడతాయని తోగడ తాము చేసిన ప్రకటనను శ్రీమతి గాంధి దృష్టికి విలేకరులు తీసుకువెళ్లగా, శాంతిభద్రతల పరిస్థితి మెరుగుపడకపోయినా, దేశమంతటా ఎన్నికలు జరుగుతున్నప్పుడు బెంగాల్‌లో పెట్టుకపోవడం చాలా కష్టమని ఆమె అన్నారు.

రాష్ట్ర కాంగ్రెసు నాయకులు బంగ్లా కాంగ్రెసుతో చర్చలు పునః ప్రారంభిస్తారా ? అని ప్రశ్నించగా, ఒకసారి ఒక అభ్యర్థిని నిలుపడమంటూ జరిగితే ఉపసంహరించడం కష్టమనీ, బంగ్లా కాంగ్రెసుతో స్థానికంగా సర్దుబాట్లు చేసుకొనే అవకాశం ఉంటే చేసుకోవాలనీ శ్రీమతి గాంధి అన్నారు. ఈ విషయం స్థానికులే నిర్ణయించుకోవాలి. నేను ఎలాంటి ఆదేశం ఇవ్వలేదు అని కూడా ఆమె తెలిపారు.

లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఏలా ఉంటాయని మీరు అంచనా వేస్తున్నారు ? నిష్పష్టమైన మెజారిటీ సంపాదించగలరని ఆశిస్తున్నారా ? అని ప్రశ్నించగా, మెజారిటీ సంపాదించాలని ఆశించని పార్టీ ఎక్కడైనా ప్రపంచంలో ఉన్నదా ? అని ఆమె ఎదురు ప్రశ్న వేశారు. నాకు సంబంధించినంత వరకు, నేను నిలాంటి అంచనాలు కట్టేయను అని శ్రీమతి గాంధి నవ్వారు.

అహమ్మదాబాద్‌లో అల్లర్లు: కర్ఫ్యూ విధింపు

అహమ్మదాబాద్, ఫిబ్రవరి 8 : అహమ్మదాబాద్‌లో నిన్న దురదృష్ట సంఘటనలు జరిగిన ఫలితంగా అధికారులు నిన్నరాత్రి కర్ఫ్యూ విధించారు.

నగరంలోని సారంగపూర్, ఖాదియా, రాయ్‌పూర్, ప్రాంతాలలో రాళ్లు విసరడం, తదితర రవుడీ చర్యలు జరిగిన దృష్ట్యా అధికారులు పై ప్రాంతాలలో కర్ఫ్యూఉత్తర్వు జారీ చేశారు.

గుంపులుగా చేరిన కొందరు వ్యక్తులు కొన్ని దుకాణాలపై రాళ్లు విసిరారు. ఒక లాంప్రీలో ఉన్న దుస్తులను లూటీచేసి రోడ్డు మీద కుప్పగా వేసి తగులబెట్టారు.

పోలీసులు వెంటనే వచ్చి మూకలను చెదరగొట్టి కర్ఫ్యూ ఉత్తర్వు చేశారు.

కర్ఫ్యూ నేటి మధ్యాహ్నం వరకు అమలులో ఉంటుంది.

నిన్న సాయంత్రం ఇక్కడ జనసంఘం ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది. భారత విమానాన్ని లాహోర్‌కు మళ్లించిన సంఘటనను ఈ సభలో ఖండించారు. విమానం మళ్లించిన ఇద్దరు దుండగుల దిష్టిబొమ్మలను ఈ సభలో తగులబెట్టారు.

—o:o—

జాతీయ కబడ్డీకి ఆంధ్రజట్టు

గుంటూరు, ఫిబ్రవరి 8 ఢిల్లీలో ఫిబ్రవరి 10 నుండి 16వ తేదీ వరకు జరిగేజాతీయ కబడ్డీ ఛాంపియన్‌షిప్ పోటీలో పాల్గొనే ఆంధ్రజట్టుకు ఆర్. టి. సి. ఉద్యోగులు శ్రీ బి. నాగేశ్వరరావు, శ్రీ పేకే నాగాపాపాలు ఎన్నికయ్యారు.

ఆర్. టి. సి. డిపో మేనేజరు శ్రీ ఆర్. రామారావు ఆంధ్రజట్టు వెంట వెడతారు.

శ్రీ వాజ్‌పేయీపై హిందూమహాసభ నాయకుని పోటీ

భోపాల్, ఫిబ్రవరి 8 : గ్వాలియర్ నియోజక వర్గంలో జనసంఘం అధ్యక్షులు శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీతో ముగ్గురు పోటీలో నిలబడ్డారు. ముగ్గురూ ప్రముఖులే. హిందూ మహాసభనాయకులు శ్రీ బ్రజనారాయన్ బ్రజేష్ మధ్యప్రదేశ్ కాంగ్రెసు వైస్ ప్రెసిడెంట్ గౌతమ్‌శర్మ యిక్కడ నుంచి పోటీ చేస్తున్నారు. మరొకరు ఖండిపెండెంటు, తతిమ్మా వారు ఉనసంహరించుకొన్నారు.

మధ్యప్రదేశ్‌లో 37 స్థానాలకు పోటీ చేస్తున్నారు. వారిలో యింకా కొంతమంది నిముఖులున్నారు.

కేంద్ర సహాయ మంత్రులు శ్రీ రాజాసింగ్ హోషంగాబాద్‌లో పోటీ చేస్తున్నారు. ఇందోర్ నుంచి కేంద్రమంత్రి శ్రీ పి. సి. సేథి పోటీ చేస్తున్నారు.

భోపాల్‌లో కొత్తకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శంకర దయాల్‌శర్మ, శ్రీ భాను ప్రకాశ్‌సింగ్‌పై పోటీ చేస్తున్నారు.

రాజమాత విజయరాజె సిండియా భిండ్ నుంచి పోటీ చేస్తున్నారు.

ఇంక పారిశ్రామికవేత్త శ్రీ రామనాథ గోయంకా, మటిభాయిపటేల్‌లు విదిశాలో పోటీ పడుతున్నారు.

ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సి. శుక్లా వెబ్బ నిధిలా నుంచి తమ పార్టీ ఎన్నికల ప్రచారం ప్రారంభించారు.

రాష్ట్రపతి వి. వి. గిరి కుమారుడు శ్రీ శంకరగిరి దామో నుంచి సంస్థాకాంగ్రెసు అభ్యర్థి వి. కె. నూల్లియా మరొక యిండెపెండెంట్ రామదాస్ నారాయన్‌లను ఎదుర్కొంటున్నారు.

ఒక బస్తర్‌లో తప్ప తతిమ్మా 36 స్థానాలలోను కొత్తకాంగ్రెసు పోటీ చేస్తున్నది. జనసంఘం 28 స్థానాలకు పోటీ చేస్తున్నది. 74 మంది యిండిపెండెంట్లు, 5 సంస్థాకాంగ్రెసు, 5 ఎస్. ఎస్. పి., 1స్వతంత్ర, 9 పి. ఎస్. పి. 13 పి. పి. ఐ. 2 మార్క్సిస్టుల పోటీలో ఉన్నారు. ఇక పోటీలో వున్న వారిలో 24 మంది రద్దయిన లోక్‌సభ సభ్యులున్నారు. 11 మంది అసెంబ్లీ సభ్యులు కూడా ఉన్నారు. అరుగురు స్త్రీలు పోటీ చేస్తున్నారు.

పాత యస్. యస్. పి. కార్యదర్శి వి. ఎస్ త్రిపాఠీ తమ పార్టీ యిండిపెండెంట్ పోటీగా చేస్తున్న కమల్ నారాయన్ శర్మను బలపరుస్తున్నది అని ప్రకటించారు. అంతకు ముందు శ్రీ శర్మకు టిక్కెట్ నిరాకరించారు.అంటూనే శ్రీ బాబూరావు పటేల్ (జనసంఘం)ను తాము సంట్ అభ్యర్థిగా పరిగణించమని రాయ్‌పూర్ ఎస్. ఎస్. పి. ప్రకటించింది. ఇక్కడ శ్రీ వి. సి. శుక్లా కొత్తకాంగ్రెసు అభ్యర్థి.

అన్నాంలో 14 సీట్లకు 78 మంది పోటీ

షిల్లాంగ్, ఫిబ్రవరి 8 : కేంద్ర ఆహార వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ అస్సామ్‌లోని బార్‌పేటా నియోజక వర్గంలో పోటీ చేస్తున్నారు. ఈయనపై ఇద్దరు అభ్యర్థులు నిలబడ్డారు.

అస్సామ్‌లో ఉపసంహరణలుపూర్తి అయిన తర్వాత 14 స్థానాలకు 78 మంది అభ్యర్థులు భాయమైనారు.

శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్‌కు ప్రధాన ప్రత్యర్థి శ్రీ కె. సి. బారువా. ఈయన జనసంఘం టిక్కెట్‌పై నిలబడ్డారు. ప్రజాస్వామ్యవాదుల ఫ్రంట్ బలపరుస్తున్నవి.

అస్సామ్‌లో ప్రధాన ప్రతిపక్షమైన పీపుల్స్ డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి ప్రఫుల్ బోరా పోటీ చేస్తున్నారు.

మంగల్‌దాయ్ నియోజక వర్గంలో పీ. ఎస్. పీ. నాయకుడు శ్రీ హీన్‌బారువాపై అస్సామ్‌లో ప్రముఖ సంగీత దర్శకనాయకుడు, నిర్మాత అయిన డాక్టర్ భూపేన్ హజారికా పోటీ చేస్తున్నారు. ఈయన పీపుల్ డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి.

—o:o—

కీ॥ శే॥ పాలెపు సత్యనారాయణ

అమలాపురం, ఫిబ్రవరి 8 : అమలాపురం తాలూకా వీరవల్లిపాలెం గ్రామ నివాసస్థులు, భూస్వామి అయిన శ్రీ పాలెపు సత్యనారాయణ తమ 76వ ఏట అమలాపురంలో జనవరి27: స్వర్గస్థులైనారు. వీరుఅమలాపురం ఆంధ్ర పత్రిక, మెయిల్‌విజయం కలెక్షాండెంటు సూర్యనారాయణ తండ్రి. వీరికి భార్య, 5 గురు కుమారులు, నలుగురు కుమార్తెలు, మనుమలు, మనుమరాండ్రకలరు.

పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లకు స్కేలు నిర్ణయం కాని సితి

అధ్యాపక సంఘం ఆందోళన: ప్రత్యేక స్కేలుకై ముఖ్యమంత్రి వద్దకు రాయబారం

విజయవాడ, ఫిబ్రవరి 8: గుడివాడలో యుటీఎఫ్ జరిగిన పి. జి. టీచర్స్ సర్వసభ్య సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పోస్ట్‌గ్రాడ్యుయేట్ టీచర్స్ అసోసియేషన్‌ను ఏర్పరచుటకు తీర్మానించినట్లు యీ సంఘంఅధ్యక్షులు శ్రీ అజ్జంపూడి కోటయ్య తెలియజేశారు.

హైస్కూళ్లలోని పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు ప్రత్యేక స్కేలు రు. 200—410,ఇతర విషయాలనుగురించి అధికారులతో చర్చించడానికి త్వరలో ఒక ప్రతినిధివర్గాన్ని హైదరాబాదు పంపాలని నిశ్చయించారు.

రాష్ట్రంలో ఏవి చేస్తున్న అన్ని తరగతుల ఉపాధ్యాయుల స్కేల్సు పదకొండు నెలల క్రిందట ఇచ్చి ఉండగా, సెకండరీ పాఠశాలల్లో పని చేస్తున్న పి. జి. ఉపాధ్యాయులకు ఇంత వరకు స్కేలు నిర్ణయించక పోవుట వల్ల వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

ఈ విషయాలను మొన్న విజయవాడలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డికి వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంకు కేంద్రమంత్రి డాక్టర్ కె.ఎల్. రావుకు సంఘ అధ్యక్షులు శ్రీ కోటయ్య ,కార్యదర్శి శ్రీ కె. రాధాకృష్ణారావు వివరిస్తూ, వినతి పత్రాలను సమర్పించారు. ప్రత్యేక స్కేలుకు బదులు సెకండరీ స్కూళ్లలోని పి. జి. టీచర్లకు అదనపు ఇంక్రిమెంట్లు ఇచ్చే విషయం ఆలోచనలో ఉన్నట్లు ఉపాధ్యాయ ప్రతినిధుల ద్వారా తెలుస్తున్నదనీ, ఇది తీరని అన్యాయమనీ, ఈ ఉపాధ్యాయులకు ప్రత్యేక స్కేలు ఇవ్వాలని ప్రభుత్వానికి సంఘ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

కలకత్తా, ఫిబ్రవరి 8 : ధన్‌బాద్ డివిజన్‌లోని 20 వేల మంది రైల్వే సిబ్బంది సమ్మె నాల్గవరోజు కూడా జరగడంతో తూర్పు రైల్వేవారు మరొక దూర ప్రయాణపు రైలు పోట్నా రాంచి ఎక్స్‌ప్రెస్ ప్రయాణాలను కూడా రద్దు చేశారు. ఇంతకు ముందు మూడు రైళ్లు రద్దు చేశారు.

విమానం మళ్ళింపు సంఘటనపై దర్యాప్తు

రాష్ట్రపతి పర వేక్షణకై జ సంఘం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8: శ్రీనగర్‌నుంచి లాహోర్‌కు బారత విమానం మళ్లించబడిన సంఘటన గురించి జరుగుతున్న దర్యాప్తుపై పర్యవేక్షణ జరుపవలసిందిగా జనసంఘం నాయకులు శ్రీ కన్వర్‌లాల్ గుప్తా, శ్రీ ఆర్. ఎస్. విద్యార్థులు రాష్ట్రపతికి విజ్ఞప్తి చేశారు.

కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్, కేంద్ర ప్రభుత్వంచేసిన ప్రకటనలు పరస్పర విరుద్ధంగా వున్నవని, విమానం మళ్లింపు సంఘటన జరిగిన తర్వాత దేశంలో శాంతిభద్రతల పరిస్థితి రోజు రోజుకు అధ్వాన్నమవుతున్నదని, అందు చేత కేంద్ర ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేయాలని కూడా వీరు రాష్ట్రపతిని కోరారు.

విమానం మళ్లింపు సంఘటన పై తమకు తెలిసిన వాస్తవ విషయాలన్నింటిని దర్యాప్తు సంఘం వారికి తెలియపరచవలసిందిగా జనసంఘం నాయకులకు రాష్ట్రపతి సలహాయిచ్చారు.

ఆంధ్రలో 200 మంది నామినేషన్లు

హైదరాబాదు, ఫిబ్రవరి 8 : ఆంధ్రప్రదేశ్‌లోని లోక్‌సభ స్థానాలకు ఇంత వరకు 200 మంది అభ్యర్థులు నామినేషన్‌లుదాఖలు చేసినట్లు నిన్న సాయంకాలం వరకు అక్కడికి సమాచారం అందింది.

నామినేషన్‌లకు నేడు ఆఖరురోజు.

ఇంత వరకు వచ్చిన నామినేషన్‌లలో అనేక మంది ఇండిపెండెంట్లు, డమ్మీ అభ్యర్థులు ఉన్నారు.

కొత్తకాంగ్రెసుచే అక్రమంగా 400 కోట్లు ఎన్నికలనిధి సేకరణ

నిజలింగప్ప ఆరోపణ: ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 :

ఎన్నికల సమయంలో కొత్త కాంగ్రెస్ చేసిన తీవ్ర అధికార దుర్వినియోగాలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి ద్వారా గాని, హైకోర్టు న్యాయమూర్తి ద్వారాగాని, ఉన్నతస్థాయి దర్యాప్తు జరపాలని సంస్థాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప కోరారు.

దిగుమతి లైసెన్సులను, పారిశ్రామిక లైసెన్సులను ఇవ్వడం ద్వారా పారిశ్రామికుల నుంచి, ఇతరుల నుంచి ఎన్నికల కోసం రూ. 400 కోట్లు నిధులను అధికార పార్టీ సేకరించిందని ఆయన ఆరోపించారు.

శ్రీ నిజలింగప్ప ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ హిందూ బ్రోకర్లను డబ్బు ఇవ్వాలని బెదిరించి చేశారనీ, పార్టీకి విరాళాలు తీసికొని, అక్రమంగా వెలకోట్లన ఊలు కదుళ్లను క్రమబద్ధం చేశారనీ సంవాద్ నుంచి తమకుసమాచారం అందిందనిచెప్పారు.

1969—70లో జరగవలసిన ఎగుమతుల దృష్ట్యా ఇచ్చేదిగుమతి లైసెన్సులు ఇంకా పూర్తిగా అమలు కాలేదనీ, కాని ముందు జరగబోయే ఎగుమతుల దృష్ట్యా లాడీయూవాలో ఒక వ్యక్తికి రు 5 కోట్ల వరకు దిగుమతి లైసెన్సులను మంజూరు చేశారనీ ఆయన చెప్పారు.

దిగుమతి లైసెన్సులను పారిశ్రామికులకు ఇవ్వడం ద్వారా పారిశ్రామికుల నుంచి, ఇతరుల నుంచి ఎన్నికల కోసం రూ. 400 కోట్లు నిధులను అధికార పార్టీ సేకరించిందని ఆయన ఆరోపించారు.

శ్రీ నిజలింగప్ప ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ హిందూ బ్రోకర్లను డబ్బు ఇవ్వాలని బెదిరించి చేశారనీ, పార్టీకి విరాళాలు తీసికొని, అక్రమంగా వెలకోట్లన ఊలు కదుళ్లను క్రమబద్ధం చేశారనీ సంవాద్ నుంచి తమకుసమాచారం అందిందనిచెప్పారు.

1969—70లో జరగవలసిన ఎగుమతుల దృష్ట్యా ఇచ్చేదిగుమతి లైసెన్సులు ఇంకా పూర్తిగా అమలు కాలేదనీ, కాని ముందు జరగబోయే ఎగుమతుల దృష్ట్యా లాడీయూవాలో ఒక వ్యక్తికి రు 5 కోట్ల వరకు దిగుమతి లైసెన్సులను మంజూరు చేశారనీ ఆయన చెప్పారు.

వ్యక్తుల అర్హతలు: బందరు ఇండిపెండెంటు అభ్యర్థి ప్రకటన

బందరు, ఫిబ్రవరి 8 : నిన్నికలలోనే టర్కు పార్టీల నిన్నికల ప్రణాళికలను చూస్తున్నాగాని పోటీ చేసే వ్యక్తుల నుంచి చెడులను నిశీలించడం జరుగడంలేదని బందరు పార్లమెంటరీ నియోజక వర్గం ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ కె. ప్రసాదరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

తమకు గల అర్హతలను వివరిస్తూ తాము ఎన్నికంటితే ఇండిపెండెంటుగానే వ్యవహరిస్తామని ఆయన పేర్కొన్నారు. (స్వ. ప

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు

రహదారుల భవనముల శాఖ. రేవుల పాట వేలం నోటీసు

ఏలూరు రోడ్సు అండ్ బిల్డింగ్సు డివిజనులోయున్న యీ దిగువ షెడ్యూలులో నుదహరింపబడిన రేవులవద్ద సుంకము వసూలు చేసుకొనే హక్కులను 1—4—1971 నుండి 31—3—1972 లో అంతకుమున్న ఒకటవత్సరమునకు షెడ్యూలులో నుదహరింపబడిన ఆ యా తేదీలలో సరియైన శ్రేష్ఠమైన వేలం వేయబడును. సదరు రేవుల తాలూకా లిస్టు పరిశీలనా ఆఫీసు ఇనస్పెక్షన్ వేళలలో ఏలూరు ఎగ్జిక్యూటివు యింజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును. పాట కాముసందలు కాంట్రాక్టరు పదవత్తు సొమ్ము, మోతుబరి సర్టిఫికెట్టు, ఎంత సొమ్ముకు యిచ్చినదీ ప్రభుత్వమువారి పాట సొమ్ము వగైరా తటస్థీకరించి యీ దిగువ షెడ్యూలులో ఆ యా రేవుల కెదురుగా గుర్తింపబడినది.

వరుస నెం	రేవుపేరు	మోతుబరి సర్టిఫికెట్ సొమ్ము	వేలంవేయు తేదీ	పదవత్తు సొమ్ము	ప్రభుత్వమువారి పాట ప్రారంభపు సొమ్ము	వేలంపాటయు స్థలము కాలము	వేలము వేయు అధికారి
1	మూర్తవాయు పాలెం	1,00,000	8—2—71	10,000	1,00,000	పి. డబ్ల్యు. డి. రహదారి బంగాలా సరస్పురము 11AM	ఎగ్జిక్యూటివ్ యింజనీరు ఆర్ అండ్ బి. లేక వారి ప్రతినిధి.
2.	దొడ్డిపట్ల	20,000	డిటో	1,750	17,400	డిటో	డిటో
3.	కోడేరు	20,000	9—2—71	2,200	21,500	నర్సాపురం రహదారి బంగాలా 11AM	డిటో
4.	ప్రక్కిలంక	3,600	10—2—71	360	3,600	ప్రక్కిలంక రహదారి బంగాలా 11.AM	అసిస్టెంటు యింజనీరు ఆర్ అండ్ బి కార్యాలయం.
5.	మునుగునూరు లంక పెదయడ్లగాడి.	600	11—2—71	60	600	ఏలూరు అసిస్టెంటు యింజనీరువారి కార్యాలయము ఏలూరు. 11.00AM	అసిస్టెంటు యింజనీరు ఆర్ అండ్ బి. వారి కార్యాలయం, ఏలూరు.

సం. కె సూర్యనారాయణరావు,
ఎగ్జిక్యూటివు యింజనీయరు ఆర్ అండ్ బి ఏలూరు.

ఆంధ్రప్రదేశ్ - పబ్లిక్ వర్క్స్ శాఖ

టిట్ టెండరు నోటీసు నెం. 484 ఎం. తేది 2—2—71

ఈ క్రింద వివరించిన పనులకు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. అనంతపురం సర్కిల్, అనంతపురం వారికి అనంతపురం నందుగల ఆఫీసునందు 15—2—71 తేదీ పాయంకాలము 3 గంటలవరకు సీలువేసిన టెండర్లు అర్హత గలిగిన మూడవ మరియు పై తరగతి కంట్రాక్టర్ల నుండి కోరబడుచున్నవి.

వరుస నెం.	పని జిల్లా తాలూకా	పనుల వివరము	డిపాజిట్ చేయవలసిన సొమ్ము	టెండరు షెడ్యూల్స్ ఇండెంటులు దొరుకు ఆఫీసు తేది	టెండరు షెడ్యూల్స్ జారీ చేయబడు రోజు	టెండరు షెడ్యూల్సు తిరిగి స్వీకరించు తేదీ మరియు సమయము	టెండరు తెరుచు తేదీ మరియు సమయము	కంట్రాక్టరు క్లాసు
1.	కర్నూలు ఆదూరు	తుంగభద్ర దిగువ కాలువ ఆయకట్టులోనున్న కోగిలతోట నుండి సిద్ధాపురం వరకు 0/0 నుండి 5.2 కి. మీ. దూరము డబ్ల్యు. బి. యం. రోడ్ నిర్మించుట.	రు. 4500/— [నాలుగువేల ఐదు వందల రూపాయలు]	12—2—71		తేది 8—2—71 నుండి 12—2—71 వరకు [ఆఫీసువేళలలోనే]	రు. పై. 30—90 [మూడు రూపాయలు తొంభై పైసలు]	I, II & III తరగతి
2.	„ „	తుంగభద్రా దిగువకాలువ ఆయకట్టులోనున్న సిద్ధాపురం గ్రామం నుండి గూళ్యము గ్రామం వరకు 0/0 కి.మీ. నుండి 4.5 కి. మీ. దూరము డబ్ల్యు.బి.యం.రోడ్ నిర్మించుట.	రు. 4200/— [నాలుగువేల రెండు వందల రూపాయలు]				డిటో	
3.	„ ఆదోని	చిన్న తుంబలగల చెరువునకుపోవు వాగునకు అడ్డముగా సుంకేశ్వరి గ్రామం వద్ద ఆనకట్ట నిర్మించుట.	రు. 3300/— [మూడువేల మూడు వందల రూపాయలు]				డిటో	

1. రూ. 30 [ముప్పది రూపాయలు] P. W. III అడర్ రిమిటెన్సెస్ టు ది క్రెడిట్ ఆఫ్ ది ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి. డివిజను అదేవారి బాతాకు చెల్లించిన చలానా.
2. 0—90 [తొంభై పైసలు] XII ఎ. జనరల్ సేల్స్‌టాక్స్ బాతాకు చెల్లించిన చలానా జతపరచవలెను.
3. ప్రతి టెండరుతోపాటు ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్ జతపరచవలెను.

[సం] యం. హనుమంతరెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
అనంతపురం సర్కిల్, అనంతపురం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టిట్ టెండరు నోటీసు నెం. 304M

ఈ క్రింద తెలుపబడిన పనులకు జి. వో. ఎం ఎస్. నెం: 1077 తేది 10—7—1967 [నకారం రిజిస్టర్డు కాంట్రాక్టర్లు] లైసెన్స్ కంట్రాక్టర్లు నుండి సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., టి. బి. పి., హెచ్. ఎల్. సి., సర్కిల్, అనంతపూరు వారిచే తేది 1—3—1971 సా. 3 గంటలవరకు లంప్‌సమ్ పారములో వేరువేరుగా సీల్డు టెండర్లు అందుకొనబడును.

వరుస నెం.	పని వివరము	డిపాజిట్ చేయవలసిన ఎర్నెస్టు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు	క్రింద వివరించిన ప్రకారం టెండరు షెడ్యూలు ఖరీదు ఇ. ఎం డి. అందు కొనవలసిన ఆఫీసు	టెండరు షెడ్యూల్స్ దరఖాస్తు ఇచ్చుట కు ఆఖరి తేది	టెండరు షెడ్యూల్స్ జారీ చేయబడు రోజు	టెండరు షెడ్యూల్సు తిరిగి స్వీకరించు తేదీ మరియు సమయము	టెండరు తెరుచు తేదీ మరియు సమయము	కంట్రాక్టరు క్లాసు
1		3	4	5	6	7	8	9	
1.	ఉరవకొండ బ్రాంచ్ కెనాల్ 116.0.486 మైలు నుండి 121.6.0 మైలు వరకు వెడల్పు చేయుట మరియు లైనింగ్ చేయుట.								
ఎ]	సబ్ వర్క్:- 116.5.330 మైలు న

యు. పి. చక్కెర మిల్లుల బెదిరింపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 : తూర్పు ఉత్తరప్రదేశ్‌లోని చక్కెర ఫ్యాక్టరీలన్నీ ఫిబ్రవరి 19 నాటికి, కేంద్రం కనీస చక్కెర లెవి ధరను పెంచకపోతే, ఆనాటి నుంచి చెరుకు అడబాన్ని నూనివేయాలని తీర్మానించుకున్నవి.

భారత చక్కెర మిల్లుల సంఘం తూర్పు యు. పి. శాఖ ప్రతినిధులు ఈ సంధ్యమ కాన్పూర్‌లో సమావేశమై ఈ నిర్ణయం చేశారు. బిపి చక్కెర, స్వేచ్ఛా మార్కెట్ చక్కెర మీద విక్రయించ బడుతుంటే సమానంగా వుండాలని కూడా వారు కోరుతున్నారు.

కేంద్ర నిర్ణయించిన గిట్టుబాటు కాని బిపి చక్కెర ధర వల్ల ఫ్యాక్టరీలకు నష్టం వస్తున్నదనేది వీరి వాదనగా వుంది.

కింగ్‌స్టన్ (జమైకా):

280 పరుగులకు జమైకా ఆలౌట్

భారత బౌలర్ల ప్రతిభ: భారత్‌కు 2 వ ఇన్నింగ్స్‌లో 4 వికెట్లకు 191 పరుగులు

కింగ్‌స్టన్, జమైకా, ఫిబ్రవరి 8 : జమైకా, భారత్ జట్ల మధ్య ఇక్కడ నటివా పార్కులో జరుగుతున్న క్రికెట్ మ్యాచ్‌లో మూడవ రోజుగా నిన్న ఆట ముగిసే సమయానికి భారత జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్ల నష్టానికి 191 పరుగులు తీసింది. అంతకుముందు జమైకా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 280 పరుగులకు అవుటయింది. భారతజట్టు మొదటి ఇన్నింగ్స్‌లో 272 పరుగులు సాధించింది. జమైకా జట్టు లోని బల్‌హోమ్ ఒక్కడే రెండు సార్లు అర్ధ సెంచరీలతో 60 పరుగులు తీసి తమ జట్టుకు మంచి బలం చేకూర్చాడు.

భారత రెండవ ఇన్నింగ్స్ నిన్న భోజన విరామ సమయానికి ముందుగానే ప్రారంభమయినది. భోజన విరామ సమయానికి భారత్ ఒక వికెట్ నష్టానికి 11 పరుగులు తీసింది. అప్పటికి మంకడ్ అవుటయ్యాడు. జమైకా జట్టు మొదటి ఇన్నింగ్స్‌లో అవుట్ కావడంలో నైపుణ్యం బయటపడ్డాడు. భారత బౌలర్లు బాగా ప్రతిభ చూపించారు.

గావ్రి రాజా ఒక వికెట్‌ను బేడీ నూడు వికెట్లను, వెంకట్రాఘవన్ రెండు వికెట్లను తీసుకున్నారు.

సర్కారు టెన్నిస్: డి. జె. భాస్కరుడు ఛాంపియన్‌షిప్

కాకినాడ, ఫిబ్రవరి 8 : ఇక్కడ జరుగుతున్న సర్కార్ టెన్నిస్ పోటీలు నిన్న బహుమతి ప్రదానోత్సవంతో ముగిశాయి. వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. జగన్నాథ సింగ్ బహుమతులను పంచిపెట్టారు.

అర్బన్ కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య సభకు అధ్యక్షత వహించారు. జూనియర్స్‌లో టి. ఉమామహేశ్వర్‌కు, గర్ల్స్‌లో శ్రీమతి రాధాకృష్ణన్‌కు ప్రత్యేక బహుమతులు అభించాయి. లిటరరీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణమూర్తి వందన సమర్పణ చేశారు.

తుది పోటీల ఫలితాలు : పురుషుల సింగిల్ ఫైనల్స్‌లో డి. జె. భాస్కర్ ఎస్. కె. రెడ్డాప్‌ను 6—3, 6—3, 1—6, 3—6, 6—3తో ఓడించి ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకున్నారు. వెటరన్ సింగిల్స్ ఫైనల్స్‌లో ఆలీ, జె. వీరభద్రరావును 6—4, 6—3 తోను, జూనియర్ సింగిల్స్‌లో ఎం. వెంకట్, బాబును 6—3, 6—4, తోను, గర్ల్స్ సింగిల్స్‌లో కుమారి ఎం. రామలక్ష్మి, శ్రీమతి సీతను 6—1, 6—4 తోను, పురుషుల డబుల్స్‌లో ఎస్. కె. రెడ్డాన్, సి. బి. ఎస్. వర్మప్రసాద్‌లు డి. జె. భాస్కర్, జి. వి. ఎస్. శర్మలను 6—3, 6—2, 6—4తోను, మిక్స్‌డ్ డబుల్స్‌లో కుమారి రామలక్ష్మి, సుబ్రహ్మణ్యలు శ్రీమతి సీతను, ఆలీని 4—6, 6—1, 6—3తోను ఓడించారు. వెటరన్ డబుల్స్‌లో వీరభద్రరావు దోసాకలి ఎస్. భగవాన్‌దాస్, రాబర్ట్‌దత్తాయ్‌లను 6—2, 6—4తో ఓడించారు. (స్వ. వి.)

స్విట్జర్లాండ్‌లో స్త్రీలకు ఓటు హక్కు

చరిత్రలో మొదటిసారిగా దఖలు

బెర్న్, స్విట్జర్లాండ్, ఫిబ్రవరి 8 : మహిళలకు ఓటు చేసే హక్కును ఇవ్వాలని స్విట్జర్లాండ్‌లోని పురుషులు నిన్న నిర్ణయించారు. దేశ చరిత్రలో స్త్రీలకు వోటింగ్ హక్కును దఖలు పరచడం ఇదే మొదటిసారి.

ఈ సమస్యపై దేశ వ్యాప్తంగా జరిగిన రిఫరెండంలో 621403 మంది పురుషులు స్త్రీలకు వోటింగ్ హక్కు కావాలని, 323596 మంది అక్కర్లేదని వోటువేశారు. 1959 లో ఒకసారి ఇలాంటి రిఫరెండం జరిగినప్పుడు పురుషులు తీర్పు ఇందుకు పూర్తిగా భిన్నంగా వున్నది. ఈసారి అన్ని రాజకీయ పక్షాలు, పార్లమెంటు ఉభయసభలు, సాంఘిక సంస్థలు, వార్తా పత్రికలు వాణిజ్య సంస్థలు, చర్చి నాయకులు స్త్రీలకు వోటింగ్ హక్కు ఇవ్వాలని పట్టుబట్టారు. జర్మన్ భాష మాట్లాడేవారు అధికంగా వున్న జగ్ ప్రాంతంలో కూడా అత్యధిక మెజారిటీతో స్త్రీలకు అనుకూలంగా తీర్పు చెప్పారు. ఈ ప్రాంతంలో స్త్రీలు పిల్లలు, చర్చి, వంటిల్లు అనే మూడు అంశాలకే పరిమితం కావాలన్నది అక్కడి మగవారి ధృఢమయిన అభిప్రాయంగా వుంటూ వచ్చింది.

స్విట్జర్లాండ్‌లో ఆడపిల్ల ఎంతపెద్ద చదువు చదివినా, చివరకు వంట ఇల్లు నిర్వహణకు పనికిరానిదే బాగా పై చదువులకు వెళ్లే వారి సంఖ్య చాలా తక్కువగా వుంటుంది. స్విస్ మహిళ అప్పు తీసుకోవాలంటే భర్త అనుమతి లిఖితపూర్వకంగా పొందాలి. బ్యాంకులో ఖాతా ప్రారంభించాలన్నా ఉద్యోగం చేయాలన్నా భర్తనుంచి వ్రాతపూర్వకమైన అనుమతి తీసుకోవాలి. అలాంటిది ఇప్పటి రిఫరెండం ఫలితంగా స్విస్ మహిళా వ్యవస్థ సమూలంగా సంస్కరించబడే అవకాశాలు వున్నాయి.

—:o:—

జనసంఘ్ నాయకుల ఎన్నికల ప్రచారం

విజయవాడ ఫిబ్రవరి 8 : ఆంధ్రప్రదేశ్ జనసంఘం నాయకులు ఈ నెల 12 నుంచి తమ పార్టీ ప్రతినిధులు పోటీ చేసే నియోజకవర్గాలలో కింది విధంగా ఎన్నికల ప్రచార కార్యక్రమాలు సాగిస్తారు.

రాష్ట్ర సంఘం అధ్యక్షులు శ్రీ డి. సూర్యప్రకాశరావు నెల్లూరులో మూడు రోజులు, కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వర్లు నిజామాబాద్‌లో రెండు రోజులు, సంయుక్త కార్యదర్శి శ్రీ టి. రామాచార్యులు వరంగల్లులో రెండు రోజులు, సంయుక్త కార్యదర్శి శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు గుంటూరులో మూడురోజులు శ్రీ జి. వి. విల్సన్ సింహరావు కాకినాడలో మూడు రోజులు.

—:o:—

న్యూఢిల్లీ సీటుకు కొత్త కాంగ్రెస్ పోటీ

న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 : న్యూఢిల్లీ లోక్‌సభ సీటుకు పోటీ చేయాలని కొత్త కాంగ్రెస్ నిర్ణయించుకుంది. అభ్యర్థి పేరును త్వరలో నిర్ణయిస్తారు. సమాచార శాఖా మంత్రి శ్రీ గుజ్రాల్ ఈ సీటును కోరుతున్నారు. జనసంఘ అభ్యర్థిగా శ్రీ సాంధి కేంద్ర ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ మధుసూధన్ ఇండిపెండెంటుగాను ఇక్కడ పోటీ చేస్తున్నారు.

జిహెచ్‌ఎంల విడుదలకోసం మౌలానా ఫరూక్ విజ్ఞప్తి

జుబ్బుల్లా, బేగ్‌లపై ఆంక్షలు రద్దు చేయాలని కూడా కాశ్మీర్ అవామీనాయకుని అభ్యర్థన

శ్రీనగర్, ఫిబ్రవరి 8 : జమ్మూ—కాశ్మీరులో ప్రవేశించరాదంటూ షేక్ అబ్దుల్లా మీర్జా అఫ్జల్ బేగ్‌లపై విధించిన ఆంక్షలను ఉపసంహరించాలని పాకిస్తాన్ అనుకూల అవామీ కార్యాచరణ సంఘం అధ్యక్షుడు మౌలానా మహ్మద్ ఫరూక్ నిన్న ఇక్కడ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈద్ పండుగ సమావేశంలో శ్రీ ఫరూక్ ప్రసంగిస్తూ రాష్ట్రమంతటాగల డిప్యూటీ కమిషనర్లు కూడా విడుదల చేయాలని కోరారు.

కాశ్మీర్ సమస్య ఇంకా అలాగే ఉన్నదని, భారత్—పాకిస్తాన్ సంబంధాలను చిక్కాకు పరుస్తున్న ప్రధానమైన అంశం అదేనని ఆయన అన్నారు.

ఈ ఉద్రిక్తతను తొలగించడానికి భారత్, పాకిస్తానులు రెండూ కూడా దీర్ఘాయుతమైన కృషి జరుపవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ మద్దతుగల అల్‌ఫతా ముజాహిదీన్ పట్టుకోవడం గురించిగాని, నిషేధించబడిన ప్లెబిసైట్ ఫ్రంట్‌తో ఆ ముఠాకు గల సంబంధాల గురించి మౌలానా ఎలాంటి ప్రస్తావన చేయలేదు. భారత విమానాన్ని బలవంతంగా మళ్లించుకొనిపోవడం గురించిగాని, లాహోర్‌లో దాని పేల్చివేత గురించిగాని ఆయన ప్రస్తావించలేదు.

కాన్పూర్‌లో పెద్దఎత్తున వినత ప్రదర్శన

కాన్పూర్, ఫిబ్రవరి 8 : భారత విమానాన్ని బలవంతంగా లాహోర్‌కు మళ్లించుకొనిపోయి పేల్చివేసినందుకు నిరసనగా రెండువేలమందికి పైగా జనసంఘం కార్యకర్తలు నిన్న ఇక్కడ పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

లూధియానా

లూధియానా : విమానం పేల్చివేత సంఘటనపై కేంద్రప్రభుత్వం కనీస పాకిస్తాన్‌పై "కఠినమైన చర్యను తీసుకోవలసిన" ప్రభుత్వానికి సంజాయితీలోని అయిదు లక్షలమంది వేపారీలు పూర్తి మద్దతు ఉంటుందని పంజాబ్‌వేపారీల ముందలి కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై ప్రకటించింది. స్థానిక కాంగ్రెసు నాయకులు నిరసనను రేగించుటకు జరిపిభుట్టాతో పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు

రషీద్ షేర్వానీ ఖండన

ఆగ్రా : భారత విమానాన్ని లాహోర్‌లో బలవంతంగా మళ్లించి పేల్చివేయడంలో పాకిస్తాన్ పాత్ర విదితమవుతోందని అఖిల భారత చిత్రతరవి, మధ్యతరవి వార్తా పత్రికల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. రషీద్ షేర్వానీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విమానం బలవంతపు మళ్లింపుదారుడు ఇద్దరికీ రాజకీయ ఆశ్రయం స్వయం ద్వారా పాకిస్తాన్ సైనిక పాలకులు తమ వ్యక్తిగత పన్ని మరోసారు బహిర్గతపరచుకొన్నారని ఆయన అన్నారు.

అంబాలా జిల్లాకు చెందిన 2000 మంది ముస్లిములు అంబాలాలో ఈద్ పండుగ సందర్భంగా సమావేశమైనప్పుడు భారత విమానం విధ్వంసాన్ని ఖండించారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవలసిందిగా ప్రధానికి వారు విజ్ఞప్తి చేశారు.

బర్మాపట్ల కమ్యూనిస్ట్ చైనా వైఖరిలో మార్పు

మూడేళ్ల తర్వాత రాయబారి నియామకం

రంగూన్, ఫిబ్రవరి 8 : ఉభయదేశాల దౌత్య సంబంధాలలో సామరస్యాన్ని సాధించే ప్రయత్నములో కమ్యూనిస్టు చైనా బర్మాలో తన రాయబారిని నియమించింది. ఈ నియామకాన్ని బర్మా విదేశీ వ్యవహారాల శాఖ నిన్న ధృవపరచింది. శ్రీ చెన్‌జావోదాస్ అనే పేరుగల ఈ కొత్త రాయబారి గతంలో న్యూఢిల్లీలోని చైనా రాయబార కార్యాలయం నందు పనిచేసి ఉన్నారు.

బర్మాలోని చైనా విద్యార్థుల మావో బ్యాడ్జీలను ధరించడంలో రంగూన్‌లో చైనా వ్యతిరేక ప్రదర్శనలు జరిగినప్పుడు ఉభయ దేశాలు తమ రాయబారులను ఉపసంహరించుకొన్న దరిమిలా రంగూన్‌లో చైనా రాయబారి పదవి గత మూడేండ్లుగా ఖాళీగానే ఉండిపోయింది.

—:o:—

హనుమంతయ్య అంజనేయ భక్తి

బెంగుళూరు, ఫిబ్రవరి 8 : బెంగుళూరు నగరంలో కొత్త కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచారంలో దైవభక్తిని కూడా చేర్చింది.

కేంద్ర వ్యాయశాఖా మంత్రి శ్రీ కె. హనుమంతయ్య, తన పేరుకు తగిన విధంగా నగర మధ్యభాగంలో మైసూరు బ్యాంకు కూడలిలో వున్న ఆంజనేయ ఆలయం నుంచి తన ఎన్నికల ప్రచారానికి ప్రారంభోత్సవం చేశారు.

ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తలు కలసి, దాదాపు రెండు గంటలపేపు ఊరేగింపుగా ఈ జనసమ్మర్దంగల వ్యాపార కేంద్రం నుంచి ఆలయంవద్దకు తీసుకువెళ్లారు.

ఇద్దరు రష్యన్‌లకు ఆస్ట్రేలియాలో రాజకీయ ఆశ్రయం

కాన్‌బెర్రా, ఫిబ్రవరి 8 : సోవియెట్ నరుకుల నౌక వోవోమోస్కావిస్కీకు చెందిన ఇద్దరు అధికారులు ఆస్ట్రేలియాలో రాజకీయ ఆశ్రయాన్ని కోరినట్లు నిన్న ఇక్కడ ప్రకటించారు.

నౌక జనవరి 25 న సిడ్నీలో లంగరు వేసిన తర్వాత ఈ ఇద్దరు అధికారులు నౌకను వదిలిపెట్టి వచ్చివేశారని వలస వ్యవహారాల శాఖ ప్రకటించింది.

ముఖ్య గమనిక :

ప్రేక్షకులు అనేక ప్రాంతాలనుండి టాకీస్ కాల్స్‌ద్వారానూ, ఉత్తరాల ద్వారానూ, స్వయంగానూ కోరటం మూలంగానూ, కలెక్షన్లుకూడా తగ్గనందువలననూ

మెక్నాప్ గోల్డ్

70MM టెక్నికలర్ చిత్రం

విజయవాడ-ఊర్వశి

తిరిగి పొడిగించడమైనది.

* తదుపరి చిత్రం ఆలివర్ తేదీకై నిరీక్షించండి.

GREAT HANDLOOMS, MILL TEXTILES
READY MADES
EXHIBITION & SALES

గొప్ప వస్త్ర ప్రదర్శనము

తిరుపతి తిరుమల దేవస్థానం అసోసియేషన్ హాలులో [స్టేట్ బ్యాంకు సమీపం] 3—2—71 నుండి వివిధములైన చేనేత వస్త్రములును నవీన రెడిమేడు దుస్తులు టెరిలిన్, టెరికాట్టన్, టీరలు, బజారు వెలకంటె తక్కువగా విక్రయించబడును. త్వరపడండి! ఈ అవకాశమును జారవిడవకండి.

ప్రదర్శనము కాలం ఉ॥ 10.30 నుండి 1.30 సా॥ 3.30 నుండి 8.30వరకు

ఆదివారములోను ఉండును

ఎన్నికలు న్యాయసమ్మతంగా, స్వేచ్ఛగా జరిగేందుకు

సార్వత్రిక ఎన్నికల్లో పోలింగ్ శాంతియుతంగా, స్వేచ్ఛగా, న్యాయ సమ్మతంగా ఉండేందుకు అన్ని ఏర్పాట్లూ జరుగుతున్నాయి. ఓటర్లను భయ పెట్టడం, మారు పేర్లతో ఓటు చేయడం—వీటి విషయంలో కఠినంగా వ్యవహరిస్తారు.

మీ ఓటు హక్కును నిర్భయంగా, అరమరికలు లేకుండా ఉపయోగించండి. మీ ఓటు రహస్యంగా ఉంటుంది.

వీరులై దౌర్జన్యాన్ని ఎదిరించడానికి ప్రయత్నించండి.

మీ ఓటు వేసేందుకు లంచమూ, ఏ ఇతర ఆకర్షణకూ లోబడవద్దు.

మీ పోలింగ్ కేంద్రం మీ నివాసానికి సమీపంలోనే ఉంది. అభ్యర్థీ, అతని తాలూకు మనుష్యులూ సమకూర్చే వాహనాలు ఉపయోగించవద్దు.

సయోజన పౌరులుగా ఓటు చేయటం మీ పవిత్ర కర్తవ్యమనీ గుర్తుంచుకోండి.

ఎస్. పి. సేన్-వర్మ
భారతదేశ ఎన్నికల ముఖ్య అధికారి

davp 70/617

విరివిగా బొగ్గు రవాణా: రైల్వేబోర్డు నిర్ణయం

ధన్‌బాద్ డివిజన్‌లో సమ్మె ఫలితం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8 : తూర్పు రైల్వేలోని ధన్‌బాద్ డివిజన్‌లోని 20 వేల రైల్వే సిబ్బంది అరవరోజు కూడా సమ్మె కొనసాగించడంతో బారియా మినహా మిగిలిన బొగ్గు గనులనుంచి విక్కువగా బొగ్గు రవాణాకుగాను ఆందుబాటులో వున్న అన్ని బాక్స్ వ్యాగనులు వినియోగించవలసిందిగా రైల్వేబోర్డువారు ఒక అత్యవసర పథకాన్ని రూపొందించారు.

రైల్వేబోర్డు అత్యవసర సమావేశం నిన్న జరిగింది. బొగ్గు రవాణాకుగాను దెబ్బతిన్న వ్యాగనులను కూడా సర్వీసులోకి తీసుకు రావలసి నిర్ణయించారు.

ధన్‌బాద్ డివిజన్‌లో సమ్మె పరిస్థితి మెరుగుపడనందున, తక్షణం చేయదగిన ఏర్పాట్లకోసం చెయిర్మన్ శ్రీ బి. పి. గంగూలీ బోర్డు అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

తూర్పు రైల్వేలో సమ్మెవల్ల ఆ ప్రాంతంలో ఎక్కడివ్యాగనులు అక్కడ నిలిచిపోవడంతో అందుబాటులో వున్న అన్ని రకాల వ్యాగనులను వినియోగించడం తప్పనిసరి అయింది.

ఇప్పటి నిర్ణయాల ఫలితంగా బెంగాల్, బిహార్ బొగ్గు నష్టాలపై పూర్తిగా ఆధారపడిన కర్మాగారాలకు, విద్యుత్ కేంద్రాలకు కూడా పూర్తి సహాయం జరగగలదని భావిస్తున్నారు.

మధ్య భారత్, సింగరేణి ప్రాంతాలనుంచి కూడా ఎక్కువగా బొగ్గు రవాణాకు తగిన ఏర్పాట్లు జరిగాయి.

ఉత్తరాదిని, ఈశాన్య ప్రాంతంలోను బొగ్గు నష్టంలో పరిస్థితి కటువుగా వుందని, చివరకు కొన్ని ప్యాసింజరు రైళ్లను కూడా రద్దు చేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చునని అనుకొంటున్నారు.

ఎల్లప్పుడు నమ్మబడునది నిత్యనూతనము ప్రజాదరణ స్తోమతగలది

72nd. DRAW
D. B. CHARITIES FUND

[వర్తిను బెంగాల్ ప్రభుత్వమువారి Memo No. 6968/PL/23—12—70 ప్రకారము అధికారముగలది]

మొదటి బహుమతి రు. 1,50,000

మరియు వందలకొలది యితర లాక్కి బహుమతులు మరియు ఆకర్షణీయమైన కన్‌సోలేషన్ బహుమతులు



మరియు ఇంకా ..... మొదటి 4 బహుమతులు పొందిన నెంబర్లుగల యితర సీరీస్‌వందలి టిక్కెట్లకున్నూ, మరియు రు. 1000 & రు. 500 గెలుచుకొన్న టిక్కెట్లు నెంబర్లుగల టిక్కెట్లకున్ను కన్‌సోలేషన్ బహుమతులు గలవు.

నిక్కచి	ప్రతి 50	ఎక్కువ అమ్మిన	ప్రదేశం	గెలుపొందిన టిక్కెట్లు
తాతాలమైన	పుస్తకాలకు	వారికి బోనస్	బోనస్	అమ్మినవారికి
బోనస్	బోనస్			10% బోనస్

అమ్మకందార్లకై ఆకర్షణీయమైన ప్రత్యేక ప్రత్యేక బహుమతులు

ఒక టిక్కెట్ రు. 1/— డ్రా తేదీ 14—5—71

మీ అదృష్టపు టిక్కెట్టును నేడే కొనండి

కార్తీ వెంకటములగల కరపత్రములు ఏకెంట్లవద్ద అభించును లేక

డి. బి. చారిటీస్ ఫండ్, 15, పోర్టుస్ట్రీట్ చర్చి వీధి, కలకత్తా—1.

IMPALA D. B 71/1

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3 Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226